RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 83 | ఆదివారం, ఏప్రిల్ 28, 2024 | పేజీలు : 4

### జపాన్ లో 6.9 తీవ్రతతో భూకంపం

టోక్యో: జపాన్ లోని బోనిన్ దీవులు లేక ఓగసవారా దీవులలో శనివారం 6.9 తీవ్రతతో భూకంపం కుదిపేసింది. ఈ విషయాన్ని ఆ దేశ వాతావరణ సంస్థ తెలిపింది. భూకంపం సాయంత్రం 5.36 గంటలకు (08.36 గ్రీన్విచ్ మీన్ టైమ్)కు సంభవించిందని, ఇది 540 కిమీ. లోతుతో, 7 సీస్మిక్ ఇంటెన్సిటీ స్కేల్ లో 3గా నమోదయిందని జపాన్ వాతావరణ సంస్థ తెలిపింది. టోక్యోకు దక్షిణాన 875 కిమీ. దూరంలో పశ్చిమ కోస్తాలో భూకంపన కేంద్రబిందువు నమోదయింది. దీనివల్ల టోక్యోలో బలహీన కంపనాలు వచ్చాయి. ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ కాలేదు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# మళ్లీ వచ్చేది.... మన ప్రభుత్వమే




**కాంగ్రెస్ బలుపు దించేందుకు ప్రజలు సిద్ధమైంద్రు..**
మీరే న్యాయం, ధర్మం చెప్పండి.. కర్రు కాల్చి వాత పెట్టండి.. ఎవరిని అందలం ఎక్కించాలో నిర్ణయించేది మీరే.. ఆ శక్తి ఉన్నది మీ దగ్గర. ధర్మాన్ని గెలిపించండి.. బీఆర్ఎస్ గెలిపించండి. మళ్లా మన గవర్నమెంటే వస్తుంది.. ఇది గ్యారెంటీ. ఎక్కడ పోయినా నా బస్సును కదలనివ్వడం లేదు. కచ్చితంగా జనం మారిపోయారు.. అర్థమైపోయింది. ఈ ప్రభుత్వానికి చురక పెట్టాలని, బలుపు దించాలని ప్రజలు ఉన్నారు. ఏం అనుమానం లేదు మన ప్రభుత్వమే వస్తుంది. అన్ని బ్రహ్మాండంగా చేసుకుందాం. రంది పడాల్సిన అవసరం లేదు అని కేసీఆర్ పేర్కొన్నారు.

నాగర్‌కర్నూల్ : మళ్లీ మన ప్రభుత్వమే వస్తది.. ఇందులో ఏం అనుమానం లేదు.. రంది పడాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తేల్చిచెప్పారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలుపును దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.
ఆనాడు మీ అండదండలతో పోరాటం చేసి తెలంగాణ తెచ్చుకున్నాం. నా చావుకు కూడా తెగించి దీక్ష పట్టి తెలంగాణ సాధించాం. కానీ ఇవాళ ఈ రాష్ట్రం ముఖ్యమంత్రి సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారు. కేసీఆర్.. నీ గుడ్లు పీకి గోటీలు అడుకుంటా. నీ పేగులు తీసి మెడలు వేసుకుంటా. ఆఖరికి వస్తే నీ ముడ్డి మీద చెడ్డి కూడా గుంజుకుంటా.. ఇది సీఎం మాట్లాడే భాషేనా..? ఇది ధర్మమేనా..? తెలంగాణ సాధించిన వ్యక్తిని, ఇన్నేండ్లు పోరాటం చేసిన వ్యక్తిని, వచ్చిన తెలంగాణను తెల్లగా చేసిన వ్యక్తిని, మంచినీళ్లు, సాగు నీళ్లు, కరెంట్ కోసం తండ్లాడిన వ్యక్తిని.. నన్ను పట్టుకుని ఇన్ని మాటలు అనొచ్చానా..? ఇది ధర్మమేనా..?ఇదఇ మన తెలంగాణ గౌరవమా..? అని కేసీఆర్ నిలదీశారు.

# కాంగ్రెస్ - సీపీఎం మధ్య.... కుదిరిన దోస్తీ



హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికలకు ముందు తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ మధ్య టక్కఫర్ పోరు నడుస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సిపిఎం నేతలు శనివారం భేటీ అయ్యారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి, సీతారాములు, వీరయ్య సిఎం రేవంత్ నివాసంలో కలిశారు. లోక్ సభ ఎన్నికలకు ముందు ఈ భేటీ జరగడం రాజకీయా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం నేతలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చే అంశంపై చర్చించే అవకాశముంది.

**ఎందుకు కలిశారంటే..**
సిపిఎం ముఖ్య నేతలు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. లోక్ సభ స్థానాల్లో మద్దతివ్వాలని సిపిఎం నేతలను రేవంత్ రెడ్డి కోరినట్లు తెలిపారు. భువనగిరి లోక్ సభతో పాటు ఇతర స్థానాల్లో మద్దతు కోరామని చెప్పారు. మరికొన్ని రాజకీయ ప్రతిపాదనలు సిపిఎం ముందుంచామని వెల్లడించారు. కాంగ్రెస్ కు మద్దతిచ్చేందుకు సిపిఎం నేతలు అంగీకరించారని తెలిపారు. దేశంలోనూ ఇండియా కూటమితో కలిసి పనిచేయనున్నారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఒకట్రెండు విషయాల్లో సిపిఎంతో సందిగ్ధత ఉందన్న సిఎం అధిష్టానంతో చర్చించి రేపటిలోగా ఏకాభిప్రాయానికి వస్తామన్నారు. సిపిఎం సహకారంతో భవిష్యత్తులో ముందుకెళ్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.
ఈ కలయిక కాంగ్రెస్ గెలుపునకు పనిచేస్తోందని భావిస్తున్నానని తెలిపారు. అటు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మీడియాతో మాట్లాడుతూ.. తమ అభ్యర్థులను బరిలో నుంచి విరమించుకోవాలని సిఎం కోరారని తెలిపారు.

# 6 గ్యారెంటీలు

## అమలు చేసి తీరుతాం: మంత్రి సీతక్క

బెజ్జూర్: 6 గ్యారెంటీలు అమలు చేసి తీరుతామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బెజ్జూరు మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్య పూర్తిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతుబంధు పూర్తిస్థాయిలో అమలు చేస్తామని, ఎన్నికల కోడ్ ఉన్నందున పలు అభివృద్ధి పథకాలు అమలు కావడం లేదన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గత కాంగ్రెస్ హయాంలో పనులు ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. బీజేపీ మతాల పేరుతో రాజకీయం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను ప్రతి ఇంటికి అందేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సుగుణ ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చిందని, ఆదివాసి గిరిజన బిడ్డను తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ... ఆదివాసి పేదలకు పెళ్లిళ్లు చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని,




ఎంపీ అభ్యర్థి సుగుణకు ఓటు వేసి గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఎంపీ అభ్యర్థి సుగుణ మాట్లాడుతూ... ప్రజా సేవ చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని మీ ముందుకు వచ్చానని, మీరు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రావి శ్రీనివాస్, గణపతి, ఓం ప్రకాష్, సిడం సకారం, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హెలికాప్టర్లో పడిపోయి మళ్లీ గాయపడ్డ మమతా బెనర్జీ



కోల్ కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం దుర్గాపూర్ లో హెలికాప్టర్లో పడిపోయింది. ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. ఆమె భద్రతా సిబ్బంది ఆమెను సకాలంలో కాపాడారు. ఆ తర్వాత ఆమె మళ్లీ అసనోల్ కు తన పయనాన్ని కొనసాగించారు. ఆమె ఎన్నికల ర్యాలీకై కుల్టీ వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. తర్వాత ఆమె కుల్టీకి వెళ్లి ర్యాలీలో ప్రసంగించారు. అక్కడ టిఎంసి అసన్ సోల్ అభ్యర్థి శత్రుఘ్న సిన్హా కు మద్దతుగా ప్రచారం చేశారు.
ఆమె గాయపడ్డం ఆరు వారాల్లో ఇది రెండో సారి. ఇదివరలో మార్చి 14 ఆమె తన ఇంట్లో పడిపోయి గాయపడ్డారు. " ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో కూర్చోబోయే ముందు బ్యాలెన్స్ తప్పి పడ్డారు. ఆమె ప్రస్తుతం బాగానే ఉన్నారు" అని ఆమెతో పాటు వెళుతున్న సీనియర్ అధికారి ఓ వార్తా సంస్థకు తెలిపారు.

## సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన... ఢిల్లీ సిఎం కేజ్రీవాల్



న్యూఢిల్లీ: లోక్ సభ ఎన్నికలకు ముందు మద్యం పాలసీ కేసులో తనను ఈడీ అరెస్ట్ చేయడం ద్వారా ఏకపక్షంగా వ్యవహరించిందని, విచారణ సంస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. బిజెపి ప్రత్యర్థి రాజకీయ పార్టీలను అణగదొక్కేందుకు ఈడీని ఉపయోగించుకుంటున్నాయని ఆరోపించారు. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈడీ అఫిడవిట్ దాఖలు చేసింది. దీనిపై కేజ్రీవాల్ స్పందించారు. ఈడీని కేంద్రం ఎలా దుర్వినియోగం చేస్తుందో చెప్పడానికి తన అరెస్ట్ నిదర్శనమన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలకు సమాన పోరాటస్థాయి కల్పించాలన్నారు. లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించక ముందే, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి రాకముందే తనను అరెస్ట్ చేసిన తీరు ఈడీ ఏకపక్ష వైఖరిని వెల్లడిస్తోందన్నారు. మద్యం పాలసీ కేసుపై కూడా కేజ్రీవాల్ స్పందించారు. దక్షిణాదికి చెందిన గ్రూప్ నుంచి తమ పార్టీ ముడుపులు తీసుకున్నట్లుగా ఎలాంటి ఆధారాలు లేవన్నారు. గోవా ఎన్నికల ప్రచారంలో ఈ డబ్బును ఉపయోగించామనడం సరికాదన్నారు. తమ పార్టీకి ఒక్క రూపాయి కూడా రాలేదని, ఎలాంటి కచ్చితమైన ఆధారాలు లేకుండా ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి బండి సంజయ్ సవాల్

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీకి మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ మోసగించిందని ఆయన ఆరోపించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. తమ మేనిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీత అని చెప్పారు. హామీలు నిలబెట్టుకోలేదని బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టారని బండి స్పష్టం చేశారు. మహిళల ఖాతాల్లో రూ. 2500 జమచేసినట్లు, ఆసరా పింఛన్లు రూ. 4వేలు ఇచ్చామని, విద్యార్థులకు భరోసా ఇచ్చామని నిరూపించాలి ఆయన డిమాండ్ చేశారు. అమలు చేసినట్లు నిరూపిస్తే పోటీ నుంచి తప్పుకోవడానికి తాను సిద్ధం అన్నారు. నిరూపించలేకపోతే మీరందరూ పోటీ నుంచి తప్పుకుంటారా? అని ప్రశ్నించారు. ఎల్లుండి వరకు నిరూపిస్తే నామినేషన్ విత్ డ్రా చేసుకుంటామని తెలిపారు.

## మల్లా రెడ్డి... యు-టర్న్




హైదరాబాద్: ఓ పెళ్లిలో శుక్రవారం ఈటెల రాజేందర్ ను కలిసిన ఎంఎల్ఏ మల్లా రెడ్డి, 'తప్పక గెలుస్తావ్' అన్నారు. కానీ నేడు(శనివారం) ఎందుకో ఏమో యు-టర్న్ తీసుకుని నేనలా అనలేదంటున్నారు. ఆయన బిఆర్ఎస్ రాగిడి లక్ష్మా రెడ్డితో కలిసి మీడియా వ్యక్తులతో మాట్లాడారు. "దయచేసి నేను చెప్పేది వినండి, నిన్న మధ్యాహ్నం 2.30 గంటలకు నేను ఒక వివాహానికి హాజరయ్యాను. నా పాత మిత్రుడు (ఈటెల రాజేందర్) చాలా రోజుల తర్వాత కలిశాడు. మేము ఒకరినొకరం ఆలింగనం చేసుకున్నాం" అన్నారు. మీడియాకు చెందిన వారు ఆయన ప్రకటనపై అడిగేందుకు ప్రయత్నించగా, " ఎవరిదైనా పుట్టిన రోజు ఉంటే మనం తప్పక శుభాకాంక్షలు చెబుతాం. దేవుని దీవెన కలగాలని కోరుకుంటాం. అలాగే నేను రాజేందర్ పుట్టిన రోజున దైవాశీస్సులు ఉండుగాక అన్నాను. ఆయన మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తున్నందున విజయోత్సు అన్నాను" అంటూ వివరించారు. శుభాకాంక్షలు చెప్పడంలో తప్పేమిటి? అని మల్లా రెడ్డి మీడియా వ్యక్తులను ప్రశ్నించారు. "నాకు ఎదురుపడిన వ్యక్తిని పలుకరించడం వెనుక ఏదో హిడెన్ అజెండా ఉందనడం ఏమిటి?" అని మల్లా రెడ్డి ప్రశ్నించారు.

## సంపాదకీయం

# మమతకు ఎదురుదెబ్బ

పశ్చిమబెంగాల్‌లో ఎనిమిదేళ్ళక్రితం జరిగిన స్కూలు పోస్టుల నియామకాలన్నీ రద్దుచేస్తూ కోల్‌కతా హైకోర్టు సోమవారం సంచలన తీర్పు ఇచ్చింది. సార్వత్రిక ఎన్నికల కాలంలో, అదీ ఇదీ అని కాకుండా ప్రతీదీ రాజకీయం కాగలిగిన వాతావరణంలో కోర్టు అత్యంత తీవ్రమైన వ్యాఖ్యలతో, ఎనిమిదేళ్ళు ఆర్జించిందంతా కొంతమంది నెలరోజుల్లోనే వెనక్కు ఇచ్చేయాల నేటువంటి తీవ్ర చర్యలతో వెలువరించిన ఈ తీర్పు మమతా బెనర్జీకి పెద్ద ఎదురుదెబ్బ. హైకోర్టు తీర్పు సమంజసంగా లేదని, అది ఏకపక్షంగా, హడావుడిగా ఇచ్చిన తీర్పు అని సుప్రీంకోర్టుకు చేసుకున్న అప్పీలులో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం వ్యాఖ్యానించింది. బియ్యాన్నీ రాళ్ళనీ వేరుచేయకుండా, మొత్తం నియామకప్రక్రియనే తప్పుబట్టి, నియమితులైన వారందరూ దొంగలేనని నిర్ధారించడం అత్యంత అమానుషం, అన్యాయం అంటూ మమత ప్రభుత్వం సుప్రీంకోర్టును శరణువేడుకుంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ స్కూళ్ళలో పనిచేస్తున్న 23,123 మంది మీద ఇలా ఒక్కసారిగా వేటువేస్తే, పాఠశాలల పనితీరు దెబ్బతింటుంది, విద్యావ్యవస్థమీద తీవ్ర ప్రభావం పడుతుంది కనుక కోల్‌కతా హైకోర్టు తీర్పు అమలును నిలిపివేయాలంటూ రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టుకు విన్నవించుకుంది. సీబీఐ నివేదిక, స్కూల్ సర్వీస్ కమిషన్ నిర్ధారణలను బట్టి చూసినప్పుడు, మొత్తం నియామక ప్రక్రియనే తప్పుబట్టడం సమంజసం కాదని రాష్ట్ర ప్రభుత్వం అంటోంది. ఈ తీర్పు సీబీఐ దర్యాప్తు నివేదికను కాలదన్నుతున్నదని, మొత్తం నియామకాల్లో 4,327 పోస్టులు మాత్రమే అక్రమంగా భర్తీ అయ్యాయన్న నిర్ధారణలన్నింటినీ కొట్టిపారేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం అంటోంది. 9, 10 తరగతుల టీచర్ పోస్టుల భర్తీలో 8.5శాతం, 11, 12 తరగతుల టీచర్ పోస్టుల భర్తీలో 14శాతం అపాయింట్‌మెంట్లు అక్రమంగా జరిగాయని వివిధ దర్యాప్తులు, విచారణలు తేల్చిన తరువాత హైకోర్టు ఆ గణాంకాలను పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని రాష్ట్రం ప్రశ్నిస్తోంది. ఇలా, గ్రూప్ సీ, డీ, నాన్ టీచింగ్‌స్టాఫ్ పోస్టుల భర్తీలో ఎన్ని అక్రమం, ఎన్ని సక్రమం అన్నది ఇప్పటికే నిర్ధారణ అయిన విషయాన్ని గుర్తుచేస్తూ, సక్రమంగా ఉన్నవాటినీ న్యాయస్థానం రద్దుచేయడం సముచితం కాదని వాదిస్తోంది. రద్దుచేసిన ఈ పోస్టులన్నింటినీ వెంటనే భర్తీచేయడం ఏ ప్రభుత్వానికైనా కష్టమే. సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముందు తమ ప్రభుత్వాన్ని తప్పుబడుతున్న ఈ తీర్పుపై ఉన్నతన్యాయస్థానంలో నిలిచిపోరాడటం రాజకీయంగా మరింత ముఖ్యం. ఎనిమిదేళ్ళుగా మమతను వెంటాడి వేధిస్తున్న వ్యవహారం ఇది. గతనెల బీజేపీలో చేరి, తామ్లుక్ లోక్‌సభ స్థానం నుంచి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న అభిజిత్ గంగోపాధ్యాయ ప్రస్తుత రాజకీయ అవతారానికి ముందు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా ఈ కుంభకోణం మీద ఎంత శ్రద్ధచూపారో అందరికీ తెలుసు. ఆయన ఆదేశాల మేరకు వరుస ఎఫ్ఐఆర్‌లు నమోదవుతూ మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్ళమీద దాడులతో తృణమూల్ తీవ్రంగా అప్రదిష్టపాలైంది. ఈ వ్యవహారంలో పద్నాలుగు కేసులను సీబీఐ విచారణకు అప్పగించి సామాన్యుల్లో మంచిపేరు తెచ్చుకున్నారు ఆయన. తీర్పులు చెప్పడానికే పరిమితం కాకుండా ఈ కేసులకు సంబంధించి విలేఖరులతో మాట్లాడుతూ, చానెళ్ళకు ఇంటర్వ్యూలు ఇస్తూ తృణమూల్ నాయకులమీద విమర్శలు చేసేవారు ఆయన. మమతాబెనర్జీ, ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీ లక్ష్యాలుగా ఆయన వ్యాఖ్యలు ఉండేవి. అవినీతివ్యతిరేకపోరాటంలో ఎంతో చొరవచూపిన ఒక సిట్టింగ్ జడ్జి హఠాత్తుగా రాజకీయ నాయకుడిగా మారిపోవడం, తృణమూల్ ఎంతోకాలంగా ఆరోపిస్తున్న పార్టీలోనే ఆయన చేరడం చాలామందిని విస్మయంలో పడవేసింది. ఆయన ఇచ్చిన అన్ని తీర్పులనూ సమీక్షించాలని అప్పట్లో డిమాండ్ చేసిన తృణమూల్, లక్షన్నరమంది జీవితాలను ప్రభావితం చేస్తున్న ఇప్పటి తీర్పు వెనుక కూడా ఆయన, ఆయన పార్టీ ఉన్నారన్న రీతిలో వ్యాఖ్యానిస్తున్నది. సోమవారం ఓ భారీ రాజకీయ పేలుడు సంభవిస్తుందని, అది మేనత్త–మేనల్లుళ్ళ పార్టీని కుదిపేస్తుందని రాష్ట్ర బీజేపీ నేత సువేందు అధికారి ఓ వారం క్రితమే చెప్పిన వైనాన్ని కూడా అది గుర్తుచేస్తున్నది. కోల్‌కత్తా హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు నిలిపివేస్తుందా లేదా అన్నది అటుంచితే, ఎన్నికల సమయంలో వెలువడిన ఈ తీర్పు ప్రభావం ప్రజలమీద ఎంతమేరకు ఉంటుందన్నది చూడాలి. ఇలా, గ్రూప్ సీ, డీ, నాన్ టీచింగ్‌స్టాఫ్ పోస్టుల భర్తీలో ఎన్ని అక్రమం, ఎన్ని సక్రమం అన్నది ఇప్పటికే నిర్ధారణ అయిన విషయాన్ని గుర్తుచేస్తూ, సక్రమంగా ఉన్నవాటినీ న్యాయస్థానం రద్దుచేయడం సముచితం కాదని వాదిస్తోంది. రద్దుచేసిన ఈ పోస్టులన్నింటినీ వెంటనే భర్తీచేయడం ఏ ప్రభుత్వానికైనా కష్టమే. సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముందు తమ ప్రభుత్వాన్ని తప్పుబడుతున్న ఈ తీర్పుపై ఉన్నతన్యాయస్థానంలో నిలిచిపోరాడటం రాజకీయంగా మరింత ముఖ్యం. ఎనిమిదేళ్ళుగా మమతను వెంటాడి వేధిస్తున్న వ్యవహారం ఇది.

# సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలి: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతం





**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి జిల్లాలో నోడల్ అధికార్లకు,పోలీస్ అధికారులు తమరికి కేటాయించిన విధులను సమన్వయం చేసుకుంటూ ఎన్నిక విధులు ప్రశాంతంగా నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎం.ఎస్.ప్రియాంక శుక్లా అన్నారు. శనివారం రోజున కలెక్టరేట్ లోని కలెక్టర్ వి సి హాల్ లో జరిగిన సమావేశంలోపోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్, వయ్యపరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా, ధృవ్ భోళా జిల్లా ఎన్నికల అధికారి, గౌతమ్ ఎన్నికల పోలింగ్ సరళి గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకు లకు వివరించారు. పోలీస్ అధికారులు, ఏ ఆర్ ఓ లు, నోడల్ అధికారులు ఈ సమావేశం పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి నియోజకవర్గం లో స్వేచ్ఛగా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు అని అన్నారు. ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి , వి ఎస్ టి, అకౌంటింగ్ టీం, ఎం ఎం సి, ఎక్సైజ్ సభ్యులు సమర్ధవంతంగా భాధ్యతలు నిర్వహించాలని జనరల్ అబ్సర్వర్ ఆదేశించారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి వి టి, వి ఎస్ టి, ఎం సి ఎం సి, ఎం ఎసి ఎం సి , నోడల్ అధికారులు సమన్వయము చేసుకుంటూ పని చేస్తున్నారు అని ఎన్నికల అధికారి, గౌతమ్ తెలిపారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో మొత్తం 3779596 ఓటర్లు ఉన్నారని , జిల్లా లో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు 24 /7 పర్యవేక్షణ చేస్తుంటారని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు అభ్యర్థులు చేసే ప్రతీ ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. డి సీ పి పద్మ పోలీస్ అబ్జర్వర్ కి వివరిస్తూ ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి ఇప్పటికే బ్రీఫింగ్ ఇవ్వడం జరిగింది అన్నారు. పోలీస్ యంత్రంగం సిద్ధంగా ఉందన్నారు. ఎన్నికలకు సంబంధించి గుర్తించిన రూట్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, సరిహద్దు చెక్ పోస్టులలో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పూర్తి నిఘాతో నిరంతరం తనిఖీ లు చేపడుతున్నామని అన్నారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, తనికీలు ముమ్మరంగా చేయడం జరిగిందన్నారు. ఎం ఎం సి కమిటీ ద్వారా చెల్లింపుల వార్తలను గుర్తించడం ప్రచురణ ముందస్తు అనుమతులు లేకుండా ప్రకటనలను ప్రచారం చెయ్యడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియా లో అభ్యర్థులు రాజకీయ పార్టీ ప్రకటనల వంటివి సకాలంలో ఆమోదిస్తూ , మంజూరు చెయ్యాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ స్లిప్పులను ఓటర్లందరికి పంపిణి జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించడంపై సమర్ధవంతమైన చర్య తీసుకోడానికి సాధారణ ప్రజలు సి " విజిల్ యాప్ ను ఉపయోగించవచ్చని తెలిపారు. ఈ యాప్ మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ కి సంబంధించిన ఫిర్యాదులను కేవలం 100 నిమిషాలలో పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్, డి సీ పి,నిఖిత పంత్, డి సీ పి పద్మ, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, విజేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సంబంధిత అధికారులచే రెండవ ర్యాండమైస్ ఎన్నికల ప్రక్రియను చేపట్టిన....

## - సాధారణ పరిశీలకులు డాక్టర్ ఎం ఎస్ ప్రియాంక శుక్లా, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్



**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజిగిరి (గరుడ వార్త):** మల్కాజిగిరి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి సంబంధించి రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ ఎం ఎస్ ప్రియాంక శుక్లా పర్యవేక్షణలో ఎన్నికల అధికారి గౌతమ్ రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ ఐ సి హాల్ లో మల్కాజ్గిరి జిల్లాకు సంబందించిన ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బందికి సంబంధించిన రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మేడ్చల్, మల్కాజ్గిరి, కుత్బుల్లాపూర్ , కూకట్ పల్లి, ఉప్పల్ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 2425 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 12230 మందిని రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. 2425 పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ ఐ సి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ ఆన్లైన్ లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తీ చేయడం జరిగింది. పిఓ లు, ఏ పి ఓ లు, ఓ పి ఓ లు ఉన్నారని తెలిపారు. ఐదు నియోజక



వర్గాలకు గాను 2861 టీమ్స్ ఉన్నాయని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ కేటాయింపు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. 2425 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓ పి ఓ లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు అభిషేక్ అగస్త్య , విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ, డి ఈఓ విజయ కుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల బకాయలతో పాటు జీతాలు వెంటనే చెల్లించాలి




**శామీర్ పేట, (గరుడ వార్త) :** గత ఐదు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని సిఐటియు రాష్ట్ర గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. శనివారం శామీర్ పేట మండలం అలియాబాద్ లోని సిఐటియు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు కిష్టప్ప అధ్యక్షతన మండల కమిటీ సిఐటియు జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసు మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకు గత ఐదు నెలలగా జీతాలు ఇవ్వడం లేదని, కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మే డే రోజున కార్మికులు అందరూ గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు మేడే జెండా ఎగిరేయాలని తెలిపారు. అనంతరం జరిగే సమావేశంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం కిష్టప్ప కొర్యారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నరసింహ, ఆరోగ్యం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే మల్లారెడ్డి



**శామీర్ పేట, (గరుడ వార్త) :** నమ్మిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. శనివారం మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతుల సమస్యల పై జగ్గంగూడ గ్రామంలో రైతులతో పాటు ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి పోస్టుకార్డు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు రైతులకు తీరని అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. రైతు సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం అందించిన సాగు నీరు, పంట పెట్టుబడి, సకాలంలో ఎరువులను కాంగ్రెస్ ప్రభుత్వం అందించకపోగా రైతు బీమాను ఎత్తివేయడం దురదృష్టకరం అన్నారు. బీజేపీ విషయానికివస్తే రైతుల సమస్యల పై డిల్లీలో పదిహేను నెలలు ధర్నా చేసినందుకు 700 మందిని పొట్టనపెట్టుకుందని విమర్శించారు. ఇప్పటికైనా రైతులకు కావాల్సిన నిరంతర విద్యుత్, సాగునీటి సరఫరా, ఎరువుల పంపిణీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైతు భీమాను అందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ రైతులతో పాటు తాను పోస్టు కార్డును సీఎం కార్యాలయానికి పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మురళి గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ రెడ్డి, నాగరాజు గుప్త, వెంకట్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈటలపై మల్లారెడ్డి పొగడ్తలు.. కేటీఆర్ స్పందన ఇదే..



హైదరాబాద్ : మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో ఈటల రాజేందర్ గెలవబోతున్నారని ఎమ్మెల్యే మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మల్లారెడ్డి తన రాజకీయం అనుభవంతోనే ఈటలపై ఆ కామెంట్స్ చేశారని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈటల రాజేందర్‌ను మునగ చెట్టు ఎక్కించి కింద పడేయాలనేది మల్లారెడ్డి వ్యూహమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ విషయంలో మల్లారెడ్డి తన రాజకీయ అనుభవాన్ని చాటుకున్నారని తెలిపారు. మల్కాజ్‌గిరిలో కచ్చితంగా గెలిచేది బీఆర్ఎస్సే. అది ఈటల రాజేందర్‌కు కూడా తెలుసు. మల్లారెడ్డి అన్న మాట అంతరార్థం తెల్వక కొంతమంది ఆగమాగమవుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

**వారందరినీ కచ్చితంగా ఓడిస్తాం..**

కొంతమంది నాయకులు స్వార్థం కోసం పార్టీ నుంచి వెళ్లిపోయిన సరే%ొ% శ్రేణులు అంతా వెళ్లడం అసాధ్యమన్నారు కేటీఆర్. బీఆర్ఎస్‌లోనే తనకు గౌరవం ఉండేదని పార్టీ మారిన తర్వాత ఈటల రాజేందర్ చెప్పిన మాటను గుర్తుంచుకోవాలి. పార్టీ మారిన కేకే, రంజిత్ రెడ్డి పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసు. కష్టకాలంలో పార్టీతో ఉన్నవాడే నాయకుడు అవుతాడు. పారిపోయిన వాళ్లు లీడర్లు ఎలా అవుతారు? పార్టీకి ద్రోహం చేసి వెళ్లిన నాయకులను ఓడించేందుకు ఎక్కువగా కష్టపడతాం. వారందరినీ కచ్చితంగా ఓడిస్తాం. పార్లమెంట్ ఎన్నికల తర్వాత పార్టీని బలోపేతం చేస్తాం.. పార్టీ శిక్షణ కార్యక్రమాలతో పాటు పార్టీ నిర్మాణంపైన దృష్టి పెడతామన్నారు కేటీఆర్.

# మల్కాజ్ గిరిలో భారీగా నామినేషన్లు


**హైదరాబాద్:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ప్రక్రియలో ఒక ఘట్టం ముగిసింది. ఉపసంహరణకు ఏప్రిల్ 29 వరకు సమయం ఉంది. మే 13న పోలింగ్ జరుగుతుంది. జూన్ 4న ఫలితాలు ప్రకటిస్తారు.. మొత్తం 17 నియోజకవర్గాలు ఉండగా 1,488 నామినేషన్లు వచ్చాయి. ఇక తెలంగాణలోని 17 స్థానాల్లో ప్రస్తుతం 9 బీఆర్ఎస్ ఖాతాలో ఉండగా, బీజేపీ 4, కాంగ్రెస్ 3, ఎంఐఎ 1 స్థానంలో గెలిచాయి. ఇదిలా ఉంటే పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్‌కు ముందే కాంగ్రెస్ 2019లో తెలంగాణలో గెలిచిన మూడు లోక్‌సభ స్థానాలు ఖాళీ అయ్యాయి. రేవంత్ పోటీ చేసిన మల్కాజ్‌గిరి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలిచిన నల్గొండ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలిచిన భువనగిరి స్థానాలకు వారు రాజీనామా చేశారు. ముగ్గురూ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడంతో ఎంపీ పదవులకు రాజీనామా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తర్వాత జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలను కాంగ్రెస్ ఛాలెంజ్‌గా తీసుకుంది. జాతీయ నాయకత్వం కూడా భారీగా ఆశలు పెట్టుకుంది. తెలంగాణ, కర్ణాటకలో మెజారిటీ సీట్లు గెలవాలని భావిస్తోంది. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. 2019లో రేవంత్‌రెడ్డి పోటీ చేసిన మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానానికి ఈసారి డిమాండ్ పెరిగింది. మినీ ఇండియాగా భావించే ఇక్కడ అన్నిరకాల ప్రజలు ఉంటారు. అన్ని రాష్ట్రాలవారు ఉంటారు. దీంతో ఇక్కడి నుంచి పోటీచేస్తే స్థానికత అంశం ప్రభావం చూపదని చాలా మంది భావిస్తారు. అందుకే ఈసారి ఇక్కడి నుంచి రాష్ట్రంలోనే అత్యధికంగా 177 నామినేషన్లు దాఖలయ్యాయి. దీని తర్వాత నల్గొండ, భువనగిరి నియోజకవర్గాలు రెండో స్థానంలో నిలిచాయి. ఈ నియోజకవర్గాల్లో 114 చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. ఇత మూడో స్థానంలో పెద్దపల్లి లోక్‌సభ స్థానం నిలిచింది. ఇక్కడ 109 నామినేషన్లు వచ్చాయి. ఇక రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాలకు దాఖలైన నామినేషన్లు ఇలా ఉన్నాయి. ఆదిలాబాద్ 42, కరీంనగర్ 94, నిజామాబాద్ 90, జహీరాబాద్ 68, మెదక్ 90, సికింద్రాబాద్75, హైదరాబాద్ 85, చేవెళ్ల 88, మహబూబ్‌నగర్ 72, వరంగల్ 89.

# బీజేపీ గెలుపు ఖాయం



రంగారెడ్డి: చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ పై బిజెపి జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మహేశ్వరం నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, గాయత్రి నగర్, లెనిన్ నగర్, బడంగ్ పేట్ లోని పలు ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రి చేసేందుకు యావత్ భారతదేశం ఎదురు చూస్తుందని అన్నారు. దేశ అభివృద్ధి కోసం కుటుంబాన్ని కూడా త్యాగం చేసి శ్రమిస్తున్న నరేంద్ర మోడీకి చేవెళ్ల ప్రజలంతా అండగా నిలవాలని ఆయన కోరారు. దేశ ఐక్యత, ప్రపంచశాంతి కోసం నరేంద్ర మోడీ నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. భారతీయ జనతా పార్టీని ఓడించలేక ప్రతిపక్షాలన్నీ ఏకమయ్యాయని అయినప్పటికీ నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కావడం ఖాయమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. విప్లవాత్మక నిర్ణయాలతో నరేంద్ర మోడీ దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేశారని, ఆయన చిత్తశుద్ధి అంకితభావం కారణంగానే ఇవాళ భారతదేశ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. గ్యారెంటీ ల పేరు చెప్పి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని, సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించడం ద్వారా ప్రజలంతా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రజా ఆశీర్వాద యాత్రలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు.

# హరీష్ రావు ట్రాప్ లో రేవంత్



**హైదరాబాద్:** తెలంగాణలో అధికారం కోల్పోయాక రాష్ట్రంలో పార్టీ అధినేత కేసీఆర్, ట్రబుల్ షూటర్ హరీశ్‌రావు వ్యూహాలు తేలిపోతున్నాయి. మరోవైపు కీలక నేతలు పార్టీని వీడుతున్నారు. వారిని కట్టడి చేయడంలోనూ త్రిమూర్తులు(కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ) విఫలమవుతున్నారు. అధికార పక్షాన్ని ఇరుకున పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోగా, బూమరాంగ్ అవుతున్నాయి. అధికార కాంగ్రెస్‌కే ఫేవర్‌గా మారుతున్నాయి. వ్యూహాలు విఫలమవుతున్నా.. ఎత్తుగడలు చిత్తవుతున్నా.. అధికార పార్టీని ఇరుకున పెట్టే ప్రయత్నాలు మానడం లేదు. అదే జరిగితే పార్టీ ఉనికే ప్రశ్నార్థకమవుతుందని గులాబీ నేతలకు తెలుసు. ఈ క్రమంలో రేవంత్‌రెడ్డి విసిరిన ఓ సవాల్ ఇప్పుడు బీఆర్ఎస్‌కు బలం తెచ్చింది. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని, అప్పుడు హరీశ్‌రావు రాజీనామా చేయాలని సవాల్ చేశారు. దీనికి హరీశ్‌రావు తగ్గేతే లేదంటూ ముందుకు వచ్చారు. రుణమాఫీతోపాటు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని, అలా చేస్తే తాను రాజీనామా చేయడంతోపాటు ఉప ఎన్నికల్లోనూ పోటీ చేయనని ప్రకటించారు.

# ఏది యథాతథం? ఏది మార్పు.....?




రాజాసింగ్ అట్లా మాట్లాడితే, సరే, అది ఆయన స్థాయి అనుకోవచ్చు. మరి పెద్దాయన కూడా అంతకు మించి మాట్లాడితే ఎవరికి చెప్పుకోగలం, ఏం చేయగలం? అని ఓ కాంగ్రెస్ నాయకుడు నిస్సహాయంగా వ్యాఖ్యానించాడు. ఉన్నది లాగేసుకుంటారని, అందరిదీ తీసుకుని కొందరికి దోచిపెడతారని మోదీ చేస్తున్న ప్రచారం ఓటింగ్‌పై ఏమి ప్రభావం వేస్తుందో, దానికి విరుగుడు ఏమిటో కాంగ్రెస్ నేతలకు బోధపడడం లేదు. ఇప్పుడు అదనంగా కొత్తగా వారసత్వ పన్ను రగడ. నీతీ న్యాయం లేవా, నియమావళి లేదా, ఇంత అధర్మయుద్ధమా? అని కాంగ్రెస్ ఆక్రోశపడుతోంది. ఎన్నికల సంఘం కల్పించుకుని, నరేంద్రమోదీ మీద అనర్హత వేటు వేస్తుందని దానికేమీ ఆశలు లేవు. న్యాయస్థానాలు జోక్యం చేసుకుని మంచీ చెడ్డా చెప్పి, పరిస్థితిని చక్కదిద్దుతాయన్న నమ్మకమూ లేదు. నిరసనలు, ఖండనలు వినిపిస్తున్నా, మోదీ, షాలు రోజుకు రోజు డోసు పెంచుతున్నారే తప్ప తగ్గడం లేదు. ఈ దాడి వెనుక ఉన్నది భయమే తప్ప, విజయోత్సాహమేమీ కాదని కొందరు చేస్తున్న విశ్లేషణలు కాంగ్రెస్‌కు కొంత ఉపశమనం ఇవ్వవచ్చును కానీ, ప్రతి వ్యూహాన్ని ఇవ్వలేవు. మోదీ, షాలు చేస్తున్న విమర్శలలోని తీవ్రతకు, బేఖాతరుతనానికి దిగ్భ్రాంతి చెందడం ఆపివేసి, ఏమి చేయాలో ఆలోచిస్తే కొంత ప్రయోజనం ఉండవచ్చు. ఇదేదో అనూహ్యమైన విషయమైనట్టు, కనీవినీ ఎరుగని ఉల్లంఘన అయినట్టు బాధపడితే ఉపయోగం లేదు. ఎన్నికలనేవి అన్ని పక్షాలూ న్యాయబద్ధంగా పోరాటం చేసే వేదికలుగా ఉండాలని అనుకోవడం ఆదర్శమే తప్ప, వాస్తవం వేరు అనేది అందరికీ తెలుసు. ప్రభుత్వంలో ఉన్న పక్షాలు అధికారబలం నుంచి అతిక్రమణలు చేస్తాయి. అబద్ధాలు చెబుతాయి. వక్రీకరిస్తాయి. పైగా, కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న పక్షం, గమ్యమూ, దాన్ని సాధించే సాధనాలూ ఏవీ పవిత్రంగా ఉండాలని విశ్వసించే రకం కాదు. ఎన్నికలు న్యాయంగా జరిపించాలని, తానూ న్యాయంగా ఉండాలని అనుకునే పక్షంలో, ఎన్నికల కమిషనర్ల నియామకంలో తటస్థతకు ఉన్న అవకాశాన్ని బీజేపీ ప్రభుత్వం ఎందుకు తొలగిస్తుంది? అంపైర్ తమవాడైతేనే కదా, ఆట అనుకూలమయ్యేది? కాబట్టి, నియమావళి భయం లేని, ప్రపంచం ఏమనుకుంటుందో అన్న సంకోచమూ లేని బలశాలి పక్షం ఏమేమి చేయగలదో బీజేపీ అది చేస్తుంది. ప్రతిపక్షం ముందే ఆ విషయం ఊహించగలగాలి. పదేళ్ల కిందట భారతీయ జనతాపార్టీ ఎన్నికల ప్రచారం, ప్రధానంగా అచ్ఛేదిన్ మీద కేంద్రీకృతమైంది. యూపీఏ పదేళ్ల కాలం చెడ్డరోజులన్న అభిప్రాయం జనంలో అప్పటికే ఏర్పడి ఉంది. 2019లో లాగా, ఇప్పటి లాగా, బీజేపీ ఉద్వేగపూరిత అంశాల మీద, విభజన కారక అంశాల మీద ఆధారపడి ఆనాడు ప్రచారం చేయలేదు. ఆ పార్టీ అమ్ములపొదిలోని అనేక అస్త్రాలు అప్పుడు అవసరమే పడలేదు. కానీ, ఈ పదేళ్ల కాలంలో, బీజేపీ తన సామాజిక, సాంస్కృతిక, రాజకీయ లక్ష్యాలను సాధించడానికి ప్రాతిపదికగా, దేశంలో ఉన్న భావవాతావరణాన్ని మార్చడానికి గట్టి ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ పార్టీ దారుణంగా బలహీనపడినా, ప్రాంతీయపార్టీలు దాదాపుగా సాగిలపడినా లేక సర్దుకుపోయినా, బీజేపీ దూకుడు మాత్రం తగ్గలేదు. అభివృద్ధి గురించి, అసమానతల గురించి, రాజ్యాంగ హక్కుల గురించి, పర్యావరణం వంటి అంశాల గురించి, హేతుబద్ధ వైజ్ఞానికత గురించి మాట్లాడే గొంతులను నియంత్రించడానికి, రాజకీయ ప్రత్యర్థులను అదుపు చేయడానికి తీవ్ర చర్యలు తీసుకున్నది, నిర్బంధంతో సరిపెట్టుకోవడం కాదు, తన ప్రచార యంత్రాంగం ద్వారా సమ్మతిని కూడా రూపొందించుకుంది. అన్ని రకాల మీడియాను దారికి తెచ్చుకుని, విద్యాసాంస్కృతిక రంగాల మీద ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలలో చరిత్ర, వర్తమానం గురించిన అభిప్రాయాలలోనే మార్పు తేగలిగింది. 2014 దాకా ఒక ఘట్టం, ఆ తరువాత జరుగుతున్నది మరో ఘట్టం అన్నరీతిలో కొత్త చరిత్ర ఉనికిలోకి వచ్చింది. ఈ మొత్తం క్రమాన్ని ఉదారవాద, వామపక్ష ఆలోచనాపరులు కొంతలో కొంత గుర్తించి, ప్రశ్నించి, ప్రతిఘటించే ప్రయత్నం చేశారు కానీ, పదేళ్ల కాలంలో బాధితులుగా ఉన్న ప్రధాన రాజకీయపక్షాలు మాత్రం నిష్క్రియలోనే కూరుకుపోయి ఉన్నాయి. కోటి నిఘానేత్రాలతో, లక్షల చేతులతో, వేలగొంతులతో పనిచేసే యంత్రాంగం అండతో, సాంకేతిక నిపుణత జోడించిన మేధలతో పనిచేస్తున్న బీజేపీని, కాంగ్రెస్ కానీ, దానితో వదులు వదులుగా చేతులు కలిపిన ఇతర ఇండియా కూటమి సభ్యపక్షాలు కానీ సాంప్రదాయ పద్ధతులతోనే ఎదిరించే ప్రయత్నం చేస్తున్నాయి. ఉద్వేగ అంశాల మీద స్వారీ చేస్తున్న అధికారపక్షాన్ని, సామాజికార్థిక సమస్యల ప్రాతిపదికగా ఎదుర్కొనాలన్న ప్రయత్నం ఎంతవరకు సఫలం అవుతుందో ఈ ఎన్నికల ఫలితాలు చెబుతాయి. ప్రజాశిబిరం నుంచి కూడా సృజనాత్మక ఉపాయాలతో అభిప్రాయ సమీకరణ చేసిన, చేస్తున్న ఉదాహరణలు చాలానే ఉన్నాయి. అయితే, ఎన్నికల ప్రచార పర్వంలో అధికారపక్షం చేసే ఒక్కొక్క వ్యూహాత్మక ప్రకటనా, అనేక మాధ్యమాలలో వందలరెట్ల తీవ్రతతో ప్రతిధ్వనించినప్పుడు, ఎదుర్కొనడం సాధ్యం కాదన్న నిరాశ కలగడం సహజం. స్థూలంగా చూస్తే, ప్రభుత్వాల తీరు మీద ప్రజల అంచనాలు స్థిర వ్యవస్థలకు, యథాతథస్థితికి వ్యతిరేకంగా, మార్పుకు అనుకూలంగా ఉంటాయి. ఎన్నికలలో ఆ అంచనాల ప్రభావం ఉంటుంది. యోగ్యత కలిగిన ప్రత్యామ్నాయం కనిపించినప్పుడు, అటువైపు మొగ్గు ఉంటుంది. ఈ క్రమం అంతా అనేక సామాజిక, స్థానిక సమీకరణాలకు, ప్రాబల్యాలకు లోబడి మాత్రమే జరుగుతుంది. యథాతథ స్థితిని కొనసాగిస్తూనే అన్ని పక్షాలూ, అన్ని ప్రభుత్వాలూ యాంటీ ఎస్టాబ్లిష్‌మెంట్ ధోరణిని అభినయిస్తూ, ఏవో మార్పులు కోరుకుంటున్నట్టు, సాధించినట్టు ప్రజలను మభ్యపెడతాయి కూడా. ఒక పార్టీని దించి మరొకదాన్ని ఎక్కించడమే మార్పు అనుకుని ప్రజలు కూడా మోసపోతూ ఉంటారు. స్వాతంత్ర్యానంతరం ఈ ఏడున్నర దశాబ్దాలూ ఈ రంగులరాట్నం తిరుగుతూనే ఉన్నది. గడచిన దశాబ్దంలో మాత్రం ఈ యథాతథస్థితి, మార్పు అన్న ద్వంద్వంలో ఒక చిత్రమైన విన్యాసం జరుగుతోంది. భారతీయ జనతాపార్టీకి ఓటువేస్తున్న పాత, కొత్త తరం ఓటర్లు, ఆ పార్టీని మార్పుకు ప్రతినిధిగా, ఒక రాడికల్ రాజకీయ శక్తిగా చూస్తున్నారు. కాంగ్రెస్‌తో సహా తక్కిన పార్టీలన్నిటిని యథాతథవాదానికి, కాలంచెల్లిన పాతదనానికి ప్రతినిధులుగా పరిగణిస్తున్నారు. వాళ్లు అట్లా అనుకోవడమే కాదు, ఎంతో కాలంగా స్థిరపడిన అనేక అభిప్రాయాలను మార్చడంలోను, అనేక ప్రభుత్వ వ్యవస్థలలో మార్పు తేవడంలోను బీజేపీ క్రియాశీలంగా ఉంటోంది. దాని రాజకీయ వాదన ప్రకారం, సమాజంలోని సకల రుగ్మతలకు కారణం, 2014 కంటె ముందున్న పాలన, ముఖ్యంగా కాంగ్రెస్ పాలన. వాళ్లు కుటుంబ రాజకీయాలు చేశారు, అవినీతికి పాల్పడ్డారు, విదేశాలకు భూములు వదులుకున్నారు, పొరుగుదేశాలతో మెతకగా ఉన్నారు, మైనారిటీలకు సంపద దోచిపెట్టారు, చరిత్ర పుస్తకాలలో ఆక్రమణదారులకు ఎక్కువ అధ్యాయాలు కేటాయించారు, విద్యాలయాల్లో హేతువాదం చెప్పారు, ఇట్లా చెప్పుకుంటూ పోతే నెహ్రూ, అతని వారసులు దేశాన్ని ఎంతో భ్రష్టుపట్టించారు, బీజేపీ దాన్నంతా చక్కదిద్దుతోంది, గాయపడ్డ హిందూ హృదయానికి మందు పూస్తోంది. రామాలయం కట్టింది. హనుమాన్ చాలీసా పారాయణానికి గ్యారంటీ ఇస్తోంది. అవినీతిని అంతం చేసి, కుటుంబపాలనను రద్దుచేసింది.

# జేఈఈలో దుమ్మురేపిన హైద్రాబాదీలు...



**హైదరాబాద్ :** జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలు విడుదల అయ్యాయి. తాజా ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన 22మంది విద్యార్థులకు 100శాతం ఎన్టీఏ స్కోర్ సాధించారు. జాతీయ స్థాయిలో అత్యధిక స్కోర్ సాధించిన వారిలో తెలుగు విద్యార్థులే అధికంగా ఉన్నారు. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష జేఈఈ-మెయిన్స్ సెషన్ 2లో ఇద్దరు బాలికలు సహా 56 మంది అభ్యర్థులు 100 ఎన్టీఏ స్కోరు సాధించారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. దేశంలోని 23 ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)ల్లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించిన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఐదేళ్ల గరిష్ట స్థాయికి వీరి సంఖ్య చేరింది. జేఈఈ మెయిన్స్ జనవరి సెషన్‌లో 23 మంది అభ్యర్థులు 100 ఎన్టీఏ స్కోర్ సాధించగా, ఏప్రిల్ సెషన్లో 33 మంది అభ్యర్థులు దీన్ని సాధించారు. 56 మంది టాపర్లలో జనరల్ కేటగిరీ నుంచి 40 మంది విద్యార్థులు, ఓబీసీ కేటగిరీ నుంచి 10 మంది, జనరల్-ఈడబ్ల్యూఎస్ కేటగిరీ నుంచి ఆరుగురు ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు చెందిన ఏ అభ్యర్థి కూడా ఈ ఏడాది 100 ఎన్టీఏ స్కోరు సాధించలేకపోయారు. ఎన్టీఏ స్కోరు, వచ్చిన మార్కుల శాతం సమానంగా లేవని అధికారులు చెబుతున్నారు. ఎన్టీఏ స్కోర్‌లు మల్టీ సెషన్ పేపర్లలో నార్మలైజ్డ్ స్కోర్లు, ఒక సెషన్లో పరీక్షకు హాజరైన వారందరికి వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటాయి. వచ్చిన మార్కులను ప్రతి సెషన్ పరీక్షకు 100 నుంచి 0 వరకు స్కేల్ గా మారుస్తారు' అని ఎన్టీఏ సీనియర్ అధికారి ఒకరు వివరించారు. పరీక్ష సమయంలో అనుచిత మార్గాలను ఉపయోగించినందుకు 39 మంది అభ్యర్థులను మూడేళ్ల పాటు జేఈఈ-మెయిన్ రాయకుండా నిషేధించినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే అమల్లో ఉన్న విధానానికి అనుగుణంగా రెండు ఎన్టీఏ స్కోర్లలో ఉత్తమమైన వాటిని పరిగణనలోకి తీసుకొని అభ్యర్థుల ర్యాంకులను విడుదల చేస్తారు. టాప్ స్కోర్ జాబితాలో 15 మంది అభ్యర్థులతో తెలంగాణ వరుసగా మూడో ఏడాది అగ్రస్థానంలో కొనసాగుతోంది. 100 శాతం మార్కులతో ఏడుగురు అభ్యర్థులతో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ లు రెండో స్థానంలో నిలిచాయి. ఆరుగురు అభ్యర్థులతో ఢిల్లీ మూడో స్థానంలో నిలిచింది. మొత్తం 14.1 లక్షల మంది మెయిన్స్ పరీక్షలకు హాజరు అయ్యారు. అభ్యర్థుల్లో దాదాపు 96 శాతం మంది జేఈఈ అడ్వాన్స్ డ్ కు అర్హత సాధించారు. మెయిన్స్ ర్యాంకులతో కేంద్ర నిధులతో నడిచే సాంకేతిక సంస్థల్లో ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్ కోర్సుల్లో అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలను కల్పిస్తారు. దేశ వ్యాప్తంగా నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీల్లో 24 వేల సీట్లు ఉన్నాయి. జేఈఈ పరీక్షను 13 భాషల్లో నిర్వహించారు. అస్సామీ, బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ భాషల్లో దేశంలోని 319 నగరాల్లో 571 కేంద్రాల్లో నిర్వహించారు.

# విద్యుత్ కోతలున్నాయి. రైతు బంధు లేదు : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

**కూకట్పల్లి :** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్యాలయంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థితో కలిసి ఆరుగురు ఎమ్మెల్యేల మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రుణ మాఫీ చేయకపోవటం పై ప్రశ్నిస్తే., బెదిరించేలా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజలను మభ్య పెడుతున్నాడు. కేసీఆర్ హయంలో విద్యుత్ కోతలు అనేవి లేవు. నేడు కాంగ్రెస్ హయంలో విద్యుత్ కోతలు, రైతు బంధు సైతం సరిగ్గా అందటం లేదు. రేపు రాబోయే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలి. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ ఎల్బీ నగర్ లో మెట్రో ట్రైన్ ఎక్కి కూకట్పల్లి వరకు ప్రయాణం చేశాము. గత పది సంవత్సరాల్లో కేసీఆర్ కేటీఆర్ లు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అన్ని రంగాలలో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టారు. ప్రజలకు ఇబ్బంది కాకుండా ప్రయాణ సౌలభ్యం కోసం మెట్రో రైలును తీసుకొని వచ్చారు. చెరువులో ఉండే చేపలు మాయం అయ్యాయి.. చెరువులు ఎండిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరువు వచ్చింది. 4వేల రూపాయల పింఛను అని ఆశ చూపెట్టి ఉన్న 2 వేలు కూడా పోగొట్టారు. కాంగ్రెస్ వచ్చినప్పటి నుండి ప్రజలకు తాగు నీటి సమస్య మొదలయ్యింది. ముఖ్యమంత్రికి, మంత్రులకు అడ్మినిస్ట్రేషన్ రావటం లేదు. పాలన చేయకుండా తిట్లతో కాలం వెళ్ళబుచ్చు తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రియల్ ఎస్టేట్ రంగం కుదేలు అయ్యింది. కరోనా సమయంలో సైతం ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తమ అభ్యర్థులను ఇంపోర్ట్ చేసుకున్నారు. రాగిడి లక్ష్మారెడ్డి స్థానికుడు. రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి కేసీఆర్ కు మల్కాజ్ గిరి సీటును బహుమతిగా ఇస్తామని అన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ 14 సంవత్సరాలు కొట్లాడి తెలంగాణ తీసుకొని వచ్చి 10 సంవత్సరాల పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి బడుగు బలహీన వర్గాల ఉన్నతికి కృషి చేశారు. రేవంత్ రెడ్డి కొడంగల్ లో ఓడిపోయాక ... మల్కాజ్ గిరి ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి యంపి గా గెలిచి, మోసం చేసి ఏ ఒక్క రోజు కూడా పార్లమెంటులో మాట్లాడింది లేదు. చెరువులు ఎండిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరువు వచ్చింది. 4వేల రూపాయల పింఛను అని ఆశ చూపెట్టి ఉన్న 2 వేలు కూడా పోగొట్టారు. కాంగ్రెస్ వచ్చినప్పటి నుండి ప్రజలకు తాగు నీటి సమస్య మొదలయ్యింది. ముఖ్యమంత్రికి, మంత్రులకు అడ్మినిస్ట్రేషన్ రావటం లేదు. పాలన చేయకుండా తిట్లతో కాలం వెళ్ళబుచ్చు తున్నారు.

# శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ మ్యానిఫెస్టో విడుదల



ముంబయి: శరద్ పవార్ నేతత్వంలోని నేషనల్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) మ్యానిఫెస్టో విడుదల చేసింది. 'శపత్‌నామా' పేరుతో గురువారం ఆ పార్టీ మహారాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ విడుదల చేశారు. మ్యానిఫెస్టోలో మహిళలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటించారు. మహిళల భద్రత కోసం వారికి సంబంధించిన సైబర్ చట్టాలను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తామని, కులగణన చేపడతామని, రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. అప్రెంటీస్‌షిప్ హక్కు, ఉద్యోగాలలో మహిళలకు 50 రిజర్వేషన్ కల్పిస్తామని పేర్కొంది.

## పాలస్తీనియన్లకు అమెరికా విద్యార్థుల సంఘీభావం...!




**వాషింగ్టన్ :** గాజాలోని పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ సైన్యం దాడులను వ్యతిరేకిస్తూ అమెరికాలో విద్యార్థుల నిరసనలు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. గాజాలో మారణహెూమాన్ని వెంటనే ఆపాలని, ఇజ్రాయెల్ సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని డిమాండ్ చేస్తూ విశ్వవిద్యాలయాల్లో ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. వందలాది మంది ర్యాలీల్లో పాల్గొంటున్నారు. పాలస్తీనియన్లకు సంఘీభావం తెలియజేస్తున్నారు. ముందస్తుగా అనుమతి లేకుండా వర్సిటీ ప్రాంగణాల్లో శిబిరాలూ ఏర్పాటు చేసుకొని, నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఒక్కరోజే 100 మందికిపైగా విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీలో గతవారం విద్యార్థుల ఆందోళన ప్రారంభమైంది. క్రమంగా దేశవ్యాప్తంగా ఇతర యూనివర్సిటీలకు వ్యాపించింది.

## అల్టిమేటం జారీ చేస్తామంటే కుదరదు



బీజింగ్: "చైనాకు అల్టిమేటం జారీ చేయడానికి బ్లింకెన్ ఇక్కడకు వచ్చి ఉన్నట్లైతే, మేము ఆయనకు లొంగిపోం, మా ప్రధాన సమస్యలపై రాజీపడే ప్రసక్తే లేదు" అని చైనా విదేశాంగ శాఖ తెలిపింది. షాంఘైలో, బ్లింకెన్ "చైనా వాణిజ్య విధానాలు, మార్కెటేతర ఆర్థిక విధానాలపై ఆందోళనలు" లేవనెత్తినట్లు వచ్చిన వార్తలపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్బిన్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా ఎల్లప్పుడూ మార్కెట్ సూత్రాలకు అనుగుణంగా ఆర్థిక , వాణిజ్య సహకారాన్ని నిర్వహిస్తుందని, బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థకు దఢంగా మద్దతు ఇస్తుందని, ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.. చైనా-అమెరికా ఆర్థిక, వాణిజ్య సంబంధాల ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన అభివద్ధికి అనుకూలమైన పరిస్థితులను సష్టించడానికి అమెరికా చైనాతో కలిసి పనిచేస్తుందని అన్నారు. . చైనాలో తన మూడు రోజుల పర్యటనను ప్రారంభించడానికి ముందు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ చైనా కమ్యూనిస్టు పార్టీ షాంఘై చీఫ్ చెన్ జినింగ్‌తో బుధవారం సమావేశమయ్యారు. చైనా-అమెరికా సంబంధాలను బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. అయితే ఈ బాధ్యత చైనా , అమెరికా రెండింటిపైనా ఉంది, కాబట్టి ఇది క్రమం, విధేయత కంటే సమాన స్థాయి కమ్యూనికేషన్‌లో ఉండాలని చైనా పరిశీలకులు చెప్పారు, బ్లింకెన్ పర్యటన చైనాను బాగా అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని చైనా భావిస్తోంది. బ్లింకెన్ పర్యటన సందర్భంగా అయిదు అంశాలపై చైనా తన వైఖరిని స్పష్టం చేసింది. చైనాలో మానవ హక్కుల గురించి అమెరికా అసత్య ప్రచారం మానుకోవాలని, దక్షిణ చైనా సముద్రం, తైవాన్ వంటి అంశాలపై చైనా సార్వ భౌమత్వానికి భంగం కలిగించే ఎటువంటి జోక్యాన్ని అనుమతించేది లేదని చెప్పింది. వాణిజ్య సంబంధాలు, ఆంక్షలకు సంబంధించిన అంశాలను ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని చెప్పింది. వాణిజ్యంలో ప్రతిష్టంభనను తొలగించే అంశంపై ఇప్పటికే రెండు దఫాల చర్చలు జరిగాయి. చైనాలో తన మూడు రోజుల పర్యటనను ప్రారంభించడానికి ముందు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ చైనా కమ్యూనిస్టు పార్టీ షాంఘై చీఫ్ చెన్ జినింగ్‌తో బుధవారం సమావేశమయ్యారు.

## రిగ్గింగ్ వల్లే వంద శాతానికిపైగా ఓటింగ్




న్యూఢిల్లీ: త్రిపురలోని పశ్చిమ త్రిపుర లోక్‌సభ నియోజకవర్గంలో, రామ్‌నగర్ శాసనసభ స్థానంలో ఈనెల 19న జరిగిన పోలింగ్‌లో వంద శాతానిపైగా పోలింగ్ నమోదుకావడంపై సిపిఎం విస్మయం వ్యక్తం చేసింది. ఈ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, మళ్లీ పోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేసింది. స్వేచ్ఛగా, న్యాయంగా ఈ ఎన్నికలు జరగలేదని సిపిఎం త్రిపుర శాఖ కార్యదర్శి జితేంద్ర చౌదరి విమర్శించారు. మజ్లిస్‌పూర్ సెగ్మెంట్‌లో 105.30 శాతం, ఖాయర్‌పూర్‌లో 100.15 శాతం, మోహన్‌పూర్ సెగ్మెంట్‌లో 109.09 శాతం పోలింగ్ నమోదైంది. " పశ్చిమ త్రిపుర లోక్‌సభ నియోజకవర్గానికి ఎన్నికలు, అదే పార్లమెంటరీ నియోజకవర్గంలో భాగమైన రామ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నిక స్వేచ్ఛగా, న్యాయంగా, సాధారణ పద్ధతిలో జరగలేదని పై రికార్డులు రుజువు చేస్తున్నాయి. బూత్‌లను స్వాధీనం చేసుకున్నప్పుడు, వ్యవస్థీకృత పద్ధతిలో పూర్తిగా రిగ్గింగ్ చేసినప్పుడే ఇటువంటి సరిపోలని పోలింగ్ శాతం జరుగుతుంది" అని విమర్శించారు. "రిటర్నింగ్ అధికారి కార్యాలయం ద్వారా పోలింగ్ స్టేషన్ల వారీగా పోలింగ్ రిపోర్టుల నుండి డేటా సేకరించాం. రిటర్నింగ్ అధికారికి ప్రిసైడింగ్ అధికారి రిపోర్టును అందించే పోలింగ్ స్టేషన్ల వారీ డేటా పబ్లిక్‌గా అందు బాటులో లేనప్పటికీ, డిమాండ్‌ను బట్టి దాన్ని యాక్సెస్ చేయవచ్చు. అలానే వివరాలు తీసుకున్నాం" అని ఆయన తెలిపారు.

## నిరసనలతో భగ్గుమన్న అర్జెంటీనా



బ్యూనస్ ఎయిర్స్: మితవాద జేవియర్ మిలే ప్రభుత్వ పొదుపు చర్యలపై అర్జెంటీనా విద్యార్థి లోకం భగ్గుమంది. ఉన్నత విద్యకు బడ్జెట్‌లో ఎడా పెడా కోత పెట్టడం, ప్రభుత్వ యూనివర్సిటీ వ్యవస్థను నిర్వీర్యం చేసే మిలే నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో ప్లాజా డి మేయాలో మంగళవారం విద్యార్థులు భారీ మార్చ్ నిర్వహించారు. ' మా కలలను భగం చేయడానికి మీరెవరు?' 'మా భవిష్యత్తును చిదిమేసే అధికారం మీకెవరిచ్చారు?' , 'దేశం అమ్మకానికి సిద్ధంగా లేదు' అన్న నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. విద్యార్థుల ఆందోళనకు మానవ హక్కుల గ్రూపులు, కార్మిక సంఘాలు, వామపక్షాలు తమ పూర్తి మద్దతు ప్రకటించాయి. నిరసనకారులతో ప్లాజా డిమేయా కిక్కిరిసిపోయింది. ఈ మార్చ్‌నుద్దేశించి అర్జెంటీనా యూనివర్సిటీ ఫెడరేషన్ అధ్యక్షుడు పీరా ఫెర్నాండెజ్ డి పికోలి మాట్లాడుతూ, ద్రవ్యోల్బణం కనివిని ఎరుగని రీతిలో పెరిగిపోయిన ఈ స్థితిలో బడ్జెట్‌లో ఉన్నత విద్యకు నిధులు పెంచాల్సింది పోయి కోత పెట్టడం దారుణమని అన్నారు. విద్యా హక్కు మానవ హక్కు అని , అసమానతలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించే విద్య ప్రభుత్వ రంగంలోనే ఉండాలని ఆయన ఉద్ఘాటించారు.. పబ్లిక్ యూనివర్సిటీలను ప్రైవేట్ పరం చేసే మిలే ప్రభుత్వ చర్యలను తిప్పికొట్టాల్సిన అవసరముందన్నారు. ఈ ఉద్యమానికి బయట నుంచి మద్దతు ఇస్తున్న పౌర సమాజానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత విద్యకు ఈ ఏడాది కేటాయించిన బడ్జెట్ ఆరు మాసాలకు కూడా చాలదని నేషనల్ ఇంటర్నల్ యూనివర్సిటీ కౌన్సిల్ వ్యాఖ్యానించింది. నిధుల కొరత వల్ల యూనివర్సిటీల్లో కొన్ని ఫ్యాకల్టీలు కొత్తగా చేర్చుకునే విద్యార్థుల సంఖ్యను బాగా కుదించేశాయి. లేబొరేటరీలకు అవసరమైన సామాగ్రి కూడా తెప్పించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ప్రభుత్వ యూనివర్సిటీలు సంక్షోభంలో పడ్డాయి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలన్నా ప్రభుత్వ వర్సిటీలను కాపాడుకోవాలని అన్నారు. ఈ నిరసనలపై మాజీ యూనివర్సిటీ ప్రొఫెసర్, పచ్చి మితవాది అయిన మిలే స్పందిస్తూ, మార్పును అడ్డుకోవడమే వీరి పని అని, నిరసనలో పాల్గొన్నవారంతా పాత ముఖాలేనని హేళన చేశారు. తన ప్రైవేటీకరణ విధానాలను సమర్థించుకున్నారు. మిలే ప్రభుత్వం పొదుపు చర్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకుంటే తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు.

## బంగారం కొనలేని స్థితిలో మహిళలు...!



**పాట్నా :** భారీగా పెరుగుతున్న ధరలతో దేశంలో అనేక మంది మహిళలు బంగారం కొనలేని స్థితిలో ఉన్నా రని, ఇక 'మంగళసూత్రాలు' గురించి మాట్లాడం ఎందుకని ప్రధానమంత్రి మోడీని ఆర్జేడీ నాయకులు తేజస్వియాదవ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల నుంచి మంగళసూత్రాలను కూడా లాగివేసుకుంటుందని మోడీ చేసిన ఆరోపణలకు స్పందిస్తూ తేజస్వి యాదవ్‌పై విధంగా స్పందించారు. పాట్నాలో విలేకరులతో తేజస్వి యాదవ్ మాట్లాడుతూ.. 'కోవిడ్ మహమ్మారి సమయంలోనూ, నోట్ల రద్దు తరు వాత, పుల్వామా ఉగ్రదాడి, సరిహద్దుల్లో ఘర్షణల కారణంగా అనేక మంది మహిళల మంగళసూత్రాలు తెగి పడ్డాయి. వీటికి ఎవరు బాధ్యత వహిస్తారో ప్రధానమంత్రి మాకు చెప్పాలి' అని అన్నారు. 'ఎన్నికలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉండాలి. అధిక ధరలతో బంగారం మహిళలు కొనలేని విధంగా మారినప్పుడు 'మంగళసూత్రం' వ్యాఖ్యలు ఇప్పుడు ఎందుకు' అని కూడా యాదవ్ అన్నారు. బీహార్‌లో రెండో దశ ఎన్నికలు జరుగుతున్న మొత్తం ఐదు స్థానాలను ఆర్జేడీ, దాని మిత్ర పక్షాలు గెలుచుకుంటాయని తేజస్వి యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఫెయిల్ జీవితం ముగిసినట్టు కాదు...!

తెలంగాణలో ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలు ఇలా వెలుబడ్డాయో లేదో క్షణాల్లోనే ఆరుగురు ఆత్మహత్యలకు పాల్పడగా, మరొకరు ఫలితాలకు కొన్ని గంటల ముందు.. ఫెయిల్ అవుతానన్న భయంతో మరో విద్యార్థిని ఫలితాలకు ముందు రోజు ఆత్మహత్య చేసుకుంది. ఉదయం ఫలితాలు వెలువడగా తీరా చూస్తే ఆమె 401 మార్కులతో పాస్ అయింది. విద్యార్థుల ఆత్మహత్యలు. ప్రభుత్వాలు అంగీకరించవలసిన భారీ సంక్షోభం.. ఈ పసికూనల ఆత్మహత్యలు విద్యార్థి లోకంలో మరొకసారి ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గడచిన దశాబ్ద కాలంగా తెలుగు రాష్ట్రాల్లోనూ ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా సంభవిస్తున్న ఆత్మహత్యల్లో ఎనిమిది శాతం విద్యార్థులవే ఉండటం ఆందోళన కలిగించే అంశం. చక్కగా చదువుకుని వివిధ వృత్తుల్లో స్థిరపడి దేశానికి మానవ వనరుల సంపదగా మారాల్సిన విద్యార్థులు అర్థాంతరంగా ప్రాణాలు తీసుకోవడంపై సమాజంలోని అన్ని వర్గాలు ఆలోచించాల్సిన తరుణం...గతంలో సావిత్రీబాయి మరియు జ్యోతిరావ్ పూలే, భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్, పెరియార్, నారాయణ్ గురు వంటి సంఘ సంస్కర్తలు ప్రజలను అణచివేత నుండి విముక్తి చేయడానికి విద్యను ఒక సాధనంగా ఉపయోగించుకోగా, నేడు సమాజం తరువాతి తరాన్ని పౌరులుగా తయారు చేసేందుకు, రాష్ట్రాలు తమ భావజాలాన్ని నిలబెట్టుకోవడానికి విద్యను ఒక సాధనంగా వాడుతున్నాయే తప్ప భవిష్యత్తులో జరిగే భారీ ముప్పును గుర్తించలేకపోతున్నాయి. ప్రభుత్వాలు, పౌర సమాజం విద్యార్థుల ఆత్మహత్యలను దేశ విద్యా వ్యవస్థ తీవ్రమైన సంక్షోభానికి సూచికగా చూడటం ప్రారంభించాల్సిన సమయం ఆసన్నమైంది. భారతదేశ జనాభాలో 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు 53-54 % మంది ఉన్నారు. మరో ముఖ్యమైన ఆందోళన ఏమిటంటే నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ప్రకారం భారతదేశంలో ప్రమాద మరణాలు, ఆత్మహత్యలు (ఏడీఎస్ఐ) నివేదిక, 2020 ప్రకారం, దేశంలో సుమారు 8.2% మంది విద్యార్థులు ఆత్మహత్యలకు బలవుతున్నారు ప్రతి 42 నిమిషాలకు ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు, అంటే ప్రతిరోజూ 34 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒక అంచనా ప్రకారం, ఒక ఆత్మహత్య కారణంగా మన దేశంలో 60-90 మంది ఇతరులు ప్రభావితమవుతారు. దీన్ని తీవ్ర సంక్షోభంగా సామాజిక సమస్యగా గుర్తించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. గుర్తించడానికి ఈ గణాంకాలు సరిపోవా? భారత్‌లో రైతుల ఆత్మహత్యలు ఎక్కువ అనే విషయం తెలిసిందే. అయితే రైతుల కంటే ఎక్కువగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2020లో రైతుల కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఆత్మహత్యలతో చనిపోయారు, 2020లో ఆత్మహత్య చేసుకున్న వారిలో 8.2% మంది విద్యార్థులు ఉండగా, 7% మంది రైతులు, ఉన్నారు, అయినప్పటికీ భారతదేశంలో రైతుల ఆత్మహత్యలు సంక్షోభంగా విస్తృతంగా గుర్తించబడుతున్నప్పటికీ, విద్యార్థుల ఆత్మహత్యలు ఎక్కువగా కబ్జాకు గురవుతున్నయి. ఈ వ్యవహారంపై కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడ సీరియస్‌గా దృష్టిపెట్టాలని పార్లమెంట్ స్థాయీ సంఘం కోరింది. రైతుల మరణాలను జాతీయ సంక్షోభంగా భావిస్తున్నామని, విద్యార్థుల మరణాలపై కూడా ఆ స్థాయిలో కలవరపడాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపినప్పటికీ ప్రభుత్వాలలో చలనం లేకపోవడం బాధాకరం. 19 నుంచి 29 ఏళ్ల లోపు వయస్సు వారిలో ప్రాణాలు తీసుకోవాలనే ఆలోచనలు ఎక్కువగా ఉండటం భవిష్యత్తుకు ప్రమాద ఘంటికలు సూచిస్తున్నాయి. మేధావులు, ప్రభుత్వాలు దీర్ఘకాలంగా రైతుల ఆత్మహత్యలను భారతదేశ వ్యవసాయ సంక్షోభంతో ముడిపెట్టారు, కానీ ముక్కు పచ్చలారని విద్యార్థుల ఆత్మహత్యల విషయంలో మాత్రం అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు తప్ప నిశితంగా పరిశీలించడం లేదు. నేటి సమాజంలో విద్యార్థులు చిన్న తప్పిదాలకు, అపజయాలకు, అతిగా ఊహించుకొని పరీక్షల్లో ఫెయిల్ అయితే ఇక జీవితమే లేదన్నట్టుగా భయపడి మంచి భవిష్యత్తు ఉన్న జీవితాన్ని మధ్యంతరంగానే ముగించేస్తున్నారు, నవ మాసాలు మోసి, పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను కాదనుకొని, క్షణికావేశంలో తీసుకుంటున్న ఈ అపరిపక్వ నిర్ణయాలు తల్లిదండ్రులను జీవిత కాలం పాటు బాధిస్తుంటాయనే విషయాన్ని పిల్లలు ఆలోచించాలి, ఈ ప్రపంచంలో నూటికి 60 శాతం మంది తమ జీవిత కాలంలో ఏదో ఒక పరీక్షల్లో ఫెయిల్ అయిన వాళ్లేనన్న విషయం తెలుసుకోండి, ముఖ్యంగా అకాడమిక్‌లో సక్సెస్ అయిన వాళ్ళ జీవితంలో సక్సెస్ కాలేకపోతున్నారు, విద్యాపరంగా ఫెయిల్ అయిన వాళ్లు జీవితంలో ఎక్కువగా రాణిస్తున్నట్లు మనందరికీ తెలిసిందే, అలాగే విద్యాపరంగా ఎదురుదెబ్బలు తిని విజయవంతమైన ప్రసిద్ధ వ్యక్తులలో థామస్ ఎడిసన్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, ఓప్రా విన్ఫ్రే, వాల్ట్ డిస్నీ ఉన్నారు. ఈ వ్యక్తులలో ప్రతి ఒక్కరు విద్యాపరమైన సవాళ్లు లేదా వైఫల్యాలను ఎదుర్కొన్నారు, కానీ చివరికి కృషి, సృజనాత్మకత ద్వారా వారి సంబంధిత రంగాలలో విజయం సాధించారు. మన పిల్లలకోసం స్వర్గం లాంటి విద్యాసంస్థలను తయారు చేయలేకపోయినా.. కనీసం వాటిని మృత్యు కేంద్రాలుగా మార్చకుండా ప్రభుత్వాలు చేయాలి, విద్యా వ్యవస్థ నిర్మాణాత్మక అంశాలపై లోతైన ఆత్మపరిశీలన అవసరం. విద్యా వ్యవస్థని సంస్కరిస్తూ విద్యార్థుల ఆత్మహత్యలు ఒక సంక్షోభమని గుర్తించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం మన సమిష్టి బాధ్యత. అలా చేయడంలో విఫలమైతే, విద్యావ్యవస్థ వారిని విఫలం చేసినందున, వారి జ్ఞాపకాలను పాతాళంలోకి నెట్టివేసి, విద్యార్థుల మృతదేహాలపై భారతీయ సమాజం నిర్మిస్తున్నామనే చేదు విషయాన్ని జీర్ణించుకోక తప్పదు.

# సోయాబీన్స్‌తో బోలేడన్ని లాభాలు....!

బరువు తగ్గడానికి, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని చెబుతుంటారు. మాంసాహారం తినేవారు గుడ్లు, మాంసం ద్వారా ప్రోటీన్‌ను పొందగలుగుతారు. అయితే శాఖాహారులకు తగినంత ప్రోటీన్ కోసం ఎలాంటి ఆహారం తీసుకోవాలి, దాంతో పాటుగానే బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మీ ఆహారంలో తగిన మొత్తంలో ప్రోటీన్ ఉండే ఆహారం తీసుకోవటం చాలా ముఖ్యం. అటువంటి అధిక ప్రోటీన్ ఆహారాలలో సోయాబీన్ కూడా ఒకటి. సోయాబీన్స్ అనేది బఠానీ కుటుంబానికి చెందినది. సోయాలో ప్రోటీన్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. క్రమం తప్పకుండా సోయాబీన్స్ తినడం వల్ల పలురకాల అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు. అంతేకాదు..సోయాబీన్‌ను తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.సోయాబీన్స్ రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో సులభంగా బరువు తగ్గవచ్చు. ఎందుకంటే ఇది మీ శరీరానికి సరైన ఎదుగుదలకు అవసరమైన తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలను కలిగి ఉంటుంది. ఇదీ కాకుండా, సోయాబీన్స్ బరువు తగ్గడంలో మీకు సహాయపడే అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. సోయాబీన్స్‌ను తీసుకోవడంతో ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. క్రమం తప్పకుండా సోయాబీన్స్ తినడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. నిద్ర లేమి సమస్యలు



దూరమవుతాయి. ఎముకలను బలంగా మార్చడంలో సోయా బీన్స్ సహాయపడతాయి. ముఖ్యంగా మహిళల్లో మోనోపాజ్ సమయంలో ఎముకలు బలహీనంగా మారుతాయి. ఈ టైంలో సోయా ఉత్పత్తులు తినడం మంచిది. మనం తీసుకునే ఆహారంలో క్రమం తప్పకుండా సోయాబీన్స్‌ను చేర్చుకోవటం వల్ల రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరాయిల్ స్థాయిలు చాలా వరకు తగ్గుతాయి. దీంతో రక్తప్రసరణలో ఇబ్బందులు ఏర్పడవు. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. సోయాబీన్స్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. సోయాను తీసుకోవడంతో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మ ఎలాస్టిసిటీని పెంచుతుంది. దీంతో చర్మం ముడతలు తగ్గిపోతాయి. చర్మం మెరుపును సంతరించుకుంటుంది.

## మైగ్రేన్‌కు చిటికెలో పరిష్కారం!



ఈ రోజుల్లో వ్యాధులు చాలా ఎక్కువ అవుతున్నాయి. ఇక ఒకప్పుడు కేవలం తలనొప్పి మాత్రమే వచ్చేది. కాస్త జెండా బాంబ్ రాస్తే తగ్గిపోయేది. ఎక్కువగా ఉంటే ఓ మాత్ర వేసుకుంటే సరిపోయేది.కానీ ప్రస్తుతం మాత్రం మైగ్రేన్ అంటూ ఇబ్బంది పెడుతుంది ఈ తలనొప్పి. ఇక చాలా వ్యాధులకు మన కిచెన్ లోనే మంత్రం ఉంటుంది. కిచెన్ లో లభించే చాలా వస్తువులు, పదార్థాలు చాలా జబ్బులను నయం చేస్తాయి. మరి మైగ్రేన్ కు కూడా మంత్రం ఏమైనా ఉందా? ఎలా తగ్గించుకోవచ్చు? శాశ్వత పరిష్కారం ఉందా అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.కేవలం నువ్వులతో తలనొప్పిని మాయం చేసుకోవచ్చు అంటే నమ్ముతారా? అవును కేవలం నువ్వులు చాలు మైగ్రేన్ ను మాయం చేయడానికి అంటారు ఆరోగ్య నిపుణులు. నువ్వులను వేయించి ప్రతిరోజు పరగడుపున అరచెంచా తినాలి. ఈ నువ్వులను తిన్న తర్వాత నీళ్లు తాగితే సరిపోతుంది. ఇలా ఒక 20 రోజులు తినాలి. ఆ తర్వాత 21 రోజులు ఈ నువ్వులను తినకూడదు. మళ్లీ 21 రోజుల తర్వాత నువ్వులను తినాలి. ఇలా మూడు సార్లు చేయాలి. ఈ చిన్న పనిని ప్రతి రోజు ఉదయం చేస్తే 20 సంవత్సరాల నుంచి వెంటాడుతున్న మైగ్రేన్ కూడా ఇట్టే తగ్గిపోతుంది అంటున్నారు నిపుణులు. దీనికి వైద్యుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు. పెద్ద పెద్ద మందులు తినాల్సిన అవసరం లేదు. కేవలం అర చెంచా నువ్వులను ప్రతి రోజు ఉదయం తింటే సరిపోతుంది. మరి తెలుసుకున్నారు కదా.. ఈ చిన్న టిప్ ను పాటించండి మీ మైగ్రేన్ ను దూరం చేసుకోండి.

## పగిలిన పెదవులతో ఇబ్బందిపడుతున్నారా..?



చలికాలంలో దాదాపుగా ప్రతి ఒక్కరికీ చర్మం పొడిబారిపోయి పెదాలు పగిలిపోతుంటాయి. కానీ, వేసవిలో పెదవులు పగిలిపోతే దానికి కారణం ఏంటో తెలుసా..? వేసవిలో వాతావరణంలో తేమ శాతం చాలా వరకు తగ్గుతుంది. తేమ కోల్పోవడం వల్ల, పెదవులు పొడిబారడం మొదలవుతుంది. మీరు కూడా వేసవిలో పెదవులు పగిలిన సమస్యతో బాధపడుతున్నారా..? అయితే ఈ వార్త మీకోసమే. పగిలిన పెదవులపై కొబ్బరి నూనెను రాయండి. ఒకటి లేదా రెండు రోజుల్లో మీరు ఫలితాలను గమనిస్తారు. కొబ్బరి నూనెలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. ఇది పెదాలను మృదువుగా, హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పగిలిన పెదవులకు కొబ్బరి నూనె.. ఇందుకోసం ముందుగా మీరు మీ పెదాలను గోరువెచ్చని నీటితో కడుక్కోవాలి. పెదాలు ఆరిన తర్వాత చేతులతో కొబ్బరి నూనెను తీసుకుని పెదాలపై సున్నితంగా మసాజ్ చేయాలి. రాత్రంతా మీ పెదవులపై కొబ్బరి నూనెను అలాగే రాసి వదిలేయండి. మరుసటి రోజు ఉదయం గోరువెచ్చని నీటితో కడిగేయండి. రెండు రోజుల్లో మీరు చక్కటి ఫలితాలను చూస్తారు. పగిలిన పెదాలకు కలబంద.. కలబంద చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. పగిలిన పెదాలను మృదువుగా చేయడానికి ఇది మంచి ఎంపిక. మీరు రాత్రి పడుకునే ముందు మీ పెదవులపై కలబంద జెల్‌ను అప్లై చేసి, మరుసటి రోజు ఉదయం నిద్రలేచిన తర్వాత కడిగేయవచ్చు. కొద్ది రోజుల్లోనే పగిలిన పెదాల నుంచి ఉపశమనం పొందుతారు. ఈ రెండు విధనాలు కాకుండా..మీరు కొన్ని హోం రెమిడీస్‌ని కూడా ప్రయత్నించవచ్చు. మీరు కూడా పెదవులు పగిలిన సమస్యతో బాధపడుతుంటే వాటిపై తేనెను రాసుకోవచ్చు. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయని చెబుతున్నారు. దీన్ని అప్లై చేయడం వల్ల మీ పెదాలు మృదువుగా ఉంటాయి. కావాలంటే దానితో లిప్ బామ్ కూడా తయారు చేసుకోవచ్చు. పగిలిన పెదవులపై కొబ్బరి నూనెను రాయండి. ఒకటి లేదా రెండు రోజుల్లో మీరు ఫలితాలను గమనిస్తారు. కొబ్బరి నూనెలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. ఇది పెదాలను మృదువుగా, హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పగిలిన పెదవులకు కొబ్బరి నూనె.. ఇందుకోసం ముందుగా మీరు మీ పెదాలను గోరువెచ్చని నీటితో కడుక్కోవాలి. పెదాలు ఆరిన తర్వాత చేతులతో కొబ్బరి నూనెను తీసుకుని పెదాలపై సున్నితంగా మసాజ్ చేయాలి. పగిలిన పెదాలకు కలబంద.. కలబంద చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. పగిలిన పెదాలను మృదువుగా చేయడానికి ఇది మంచి ఎంపిక.

## సైక్లింగ్ మీ జీవితాన్నే మార్చేస్తుంది....!

ప్రస్తుత కాలంలో చాలామంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. అందుకే.. ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండటానికి చాలామంది జిమ్‌కి వెళ్లి చెమటలు చిందిస్తారు.. అంతేకాకుండా వాకింగ్, జాగింగ్, యోగా చేయడం లాంటివి చేస్తారు.అయితే, ఇలా కాకుండా.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే సులభమైన, ఆహ్లాదకరమైన వ్యాయామం కూడా మరొకటి ఉంది.. అదే.. సైక్లింగ్.. సైకిల్ తొక్కడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.. సైక్లింగ్ అనేది రవాణాకు ఆర్థిక సాధనం మాత్రమే కాదు.. ఇది మీ మొత్తం శరీరానికి గొప్ప వ్యాయామం కూడా.. ఇది ఫిట్ గా ఉండటంలో బాగా సహాయపడుతుంది.. ఇలాంటి పరిస్థితుల్లో సైకిల్ తొక్కడం వల్ల కలిగే కొన్ని ప్రత్యేక ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఫిజికల్ ఫిట్‌నెస్: సైక్లింగ్ అనేది పూర్తి శరీర వ్యాయామం. ఇది మీ కాళ్ళు, కండరాలు, ఎగువ శరీర కండరాలను బలపరుస్తుంది. రెగ్యులర్ సైక్లింగ్ కూడా మీ హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.. ఇంకా శక్తిని పెంచుతుంది.బరువు తగ్గడంలో సహాయపడుతుంది: సైక్లింగ్ కేలరీలను బర్న్ చేయడానికి గొప్ప మార్గం. మీరు ఎంత వేగంగా సైకిల్ తొక్కితే.. అంత వేగంగా ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయి. మానసిక ఆరోగ్య ప్రయోజనాలు: వ్యాయామం చేసే సమయంలో శరీరం ఎండార్ఫిన్స్ అనే హార్మోన్లను విడుదల



చేస్తుంది. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. సైక్లింగ్ అనేది ఒత్తిడిని తగ్గించడానికి, మానసికంగా బలంగా ఉంచడానికి ఒక గొప్ప మార్గం.. పర్యావరణ అనుకూలం: సైక్లింగ్ పర్యావరణాన్ని కలుషితం చేయదు. ఇది ట్రాఫిక్ జామ్‌లను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఇంకా పర్యావరణానికి మేలు చేస్తుంది. అన్ని వయసుల వారికి అనుకూలం: సైక్లింగ్ అన్ని వయసుల వారికి తగిన వ్యాయామం. చిన్నపిల్లలైనా, యువకులైనా, వృద్ధులైనా మీ ఫిట్‌నెస్‌కు అనుగుణంగా సైకిల్ తొక్కవచ్చు.

## దానిమ్మ జ్యూస్‌తో ఇన్ని లాభాలా......?




మన శరీరానికి కచ్చితంగా ఇమ్యూనిటీ బూస్ట్ తో పాటు రక్తం కూడా ఎక్కువగా ఉండాలి.. చాలామంది బరువు తగ్గాలనుకునే వారు సరైన ఫుడ్ ని ఎంచుకోక చాలా ఇబ్బందులు పడుతూ ఉంటారు.దీని వల్ల వీక్ అయిపోయి..చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. ఇలాంటివారు కచ్చితంగా దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల ఇమ్యూనిటీ బూస్ట్ కూడా పెరుగుతుంది. రాత్రి పడుకునే సమయంలో దానిమ్మ జ్యూస్ తాగడం వల్ల నిద్రలేని సమస్యలు కూడా చెక్ పెట్టవచ్చు.దానిమ్మ పండులో ఉండేటువంటి యాంటీ ఆక్సిడెంట్లు శక్తిని పెంచడానికే కాకుండా శ్వాసకోశ సంబంధిత సమస్యలను కూడా దూరం చేస్తాయి. శరీరానికి కూడా వెంటనే ఇమ్యూనిటీ కావాలి అంటే దానిమ్మ జ్యూస్ బెస్ట్ ఆప్షన్.. దానిమ్మ జ్యూస్ ను మన డైట్ లో యాడ్ చేసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాలను కూడా తగ్గిస్తాయి. వీటితోపాటు జీర్ణక్రియను కూడా పెంచేలా చేస్తుంది. గుండె ఆరోగ్యంగా ఉండేలా దానిమ్మ జ్యూస్ చాలా ఉపయోగపడుతుంది.దానిమ్మ పండుతో బరువు తగ్గడమే కాకుండా ఇందులో నీటి శాతం కూడా ఎక్కువగా ఉంటుంది.. ఎండాకాలం దానిమ్మ జ్యూస్ మంచి బెస్ట్ ఆప్షన్ గా ఉన్నది. దానిమ్మ పండుని వారంలో కనీసం రెండు మూడు సార్లు అయినా తింటే తగినంత శక్తి లభిస్తుంది.

## రోజూ ఉదయాన్ని ఈ వాటర్ తాగండి....!



అవిసె గింజలు ఆరోగ్యానికి ఎంతో మంచివని ఆరోగ్య నిపుణులు చెబుతారు. అయితే అవిసె గింజల నీళ్లు ద్వారా కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయంటున్నారు. అవును ఒక గ్లాసు అవిసె గింజలు నానబెట్టిన నీటిని పరగడుపునే తాగితే..కీళ్లనొప్పులు, ఉబ్బసం, క్యాన్సర్, రక్తనాళాల వ్యాధులు, అధిక రక్తపోటు, హార్మోన్ల అసమతుల్యత, హృదయ సంబంధ వ్యాధులు, డైవర్టిక్యులర్ వ్యాధి, మరెన్నో అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చంటున్నారు. ఉదయాన్నే కాఫీ, టీలకు బదులు ఈ నీటిని తీసుకోవాలంటున్నారు. ఇందులో కేలరీలు, పిండి పదార్థాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్, థయామిన్, రాగి, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, సెలీనియం, జింక్, విటమిన్ %దీ%6, ఐరన్, ఫోలేట్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవిసె గింజలు నానబెట్టిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంతోపాటు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది పేగు సమస్యలను అధిగమించడంలో మీ శరీరానికి సహాయపడుతుంది. అవిసె గింజలు భేదిమందుగా పనిచేస్తాయి.అదనంగా, ఇది అతిసారం, మలబద్ధకంతో సహా తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో సహాయపడుతుంది. ఈ నీటిని తాగడం వల్ల జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. ఇది ఫ్రీ రాడికల్స్ ఏర్పడటాన్ని తగ్గించడం ద్వారా కొత్త జుట్టు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది.అవిసె గింజలు చర్మాన్ని అవసరమైన పోషకాలతో నింపుతాయి. మీకు ప్రకాశవంతమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తాయి. మొటిమలు కలిగించే ఆండ్రోజెన్ హార్మోన్ల ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది. హై బ్లడ్ షుగర్ లెవెల్స్ నిర్వహించడంలో సహాయపడుతుంది. మధుమేహాన్ని నివారించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. అవును ఒక గ్లాసు అవిసె గింజలు నానబెట్టిన నీటిని పరగడుపునే తాగితే..కీళ్లనొప్పులు, ఉబ్బసం, క్యాన్సర్, రక్తనాళాల వ్యాధులు, అధిక రక్తపోటు, హార్మోన్ల అసమతుల్యత, హృదయ సంబంధ వ్యాధులు, డైవర్టిక్యులర్ వ్యాధి, మరెన్నో అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చంటున్నారు. ఉదయాన్నే కాఫీ, టీలకు బదులు ఈ నీటిని తీసుకోవాలంటున్నారు. ఇందులో కేలరీలు, పిండి పదార్థాలు, కొవ్వు, ఫైబర్, ప్రోటీన్, థయామిన్, రాగి, మాంగనీస్, మెగ్నీషియం, భాస్వరం, సెలీనియం, జింక్, విటమిన్ %దీ%6, ఐరన్, ఫోలేట్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవిసె గింజలు నానబెట్టిన నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంతోపాటు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అవిసె గింజలు భేదిమందుగా పనిచేస్తాయి. అదనంగా, ఇది అతిసారం, మలబద్ధకంతో సహా తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో సహాయపడుతుంది. ఈ నీటిని తాగడం వల్ల జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.

## డయేరియా సమస్యతో ఇబ్బందిపడుతున్నారా



వేసవిలో చాలా మంది కడుపు సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతూ ఉంటారు. ఈ సీజన్‌లో గ్యాస్, కడుపు ఉబ్బరం, విరేచనాలు వంటి సమస్యలు ఎక్కువగా వస్తాయి. చిన్న చిన్న అజాగ్రత్తలతో పొట్ట సమస్యలు వస్తాయి.ఇలాంటి సమస్యల్లో ఒకటి డయేరియా సమస్య. ఈ సమస్య కలిగితే శరీరంలో నీటి సమస్య కూడా రావచ్చు. వేసవిలో స్పైసీ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల ఈ సమస్య వస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొన్నిసార్లు బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల కూడా డయేరియా సమస్య వస్తుందని డైటీషియన్ మోహిని డోంగ్రే చెబుతున్నారు. అందువల్ల వేసవి సీజన్‌లో తినే ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే కొన్ని రకాల ఇంటి నివారణలతో డయేరియా సమస్యను కూడా అధిగమించవచ్చు. నిమ్మరసం: డయేరియా సమస్యకు నిమ్మకాయ చాలా మేలు చేస్తుంది. ఇందులో విటమిన్ సి, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. నిమ్మరసాన్ని తాగడం వల్ల శరీరం కూడా హైడ్రేటెడ్‌గా ఉంటుంది. ఒక నిమ్మకాయ రసం, పుదీనా కలిపిన నీటిని తాగడం వల్ల చాలా ప్రయోజనాలను పొందవచ్చు.



# ఆ టైమ్‌లో డబ్బులు ఆయన ఇచ్చారు

విజయ్ దేవరకొండ ఇక సినిమాలోని పాటలు టీజర్ అలాగే ట్రైలర్ కూడా మరింత హైప్ క్రియేట్ చేశాయి. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ దిల్ రాజు ప్రొడక్షన్లో చేసిన మొదటి చిత్రం ఫ్యామిలీ స్టార్ ఈనెల 5వ తేదీన గ్రాండ్ గా విడుదలకు కాబోతున్న విషయం తెలిసిందే. గీత గోవిందం లాంటి సినిమా తర్వాత విజయ్ పరుశురామ్ దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. దీంతో ఈ సినిమాపై ముందుగానే పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ అయ్యాయి. ఇక సినిమాలోని పాటలు టీజర్ అలాగే ట్రైలర్ కూడా మరింత హైప్ క్రియేట్ చేశాయి. మొత్తానికే సినిమా ప్రమోషన్స్ తో కూడా మంచి అంచనాలను క్రియేట్ చేసుకుంది. ఇక ఫ్యామిలీ స్టార్ సినిమా ప్రమోషన్ ఈవెంట్ మేకర్స్ సినిమాలోని అనేక రకాల విషయాలను తెలియజేశారు. అలాగే విజయ్ దేవరకొండ తన పర్సనల్ లైఫ్ లోని మరికొన్ని విషయాలను కూడా తెలియజేశాడు. దేవరకొండ మరో ఆన్సర్! తన ఆర్థిక పరిస్థితుల గురించి కూడా చెప్పాడు. ఒకానొక టైం లో హీరోగా చేసిన తర్వాత కూడా కొన్నిసార్లు డబ్బులు ఉండేవి కావు అని ఆ టైంలో వేరొకరిని అడగాల్సి వచ్చింది అని వివరణ ఇచ్చాడు. ముఖ్యంగా కోవిడ్ టైమ్ లో నాకు డబ్బులు టైట్ ఉంటే అప్పుడే దిల్ రాజు గారు బ్యాక్ టు బ్యాక్ కథలు పంపిస్తున్నారు. అయితే ఆ టైంలో స్క్రిప్టులు కాదు ముందు కొన్ని డబ్బులు ఉంటే ఇవ్వండి అని చాలా టైట్ గా ఉంది అని నేనే స్వయంగా అడిగాను. అలా అడగ్గానే దిల్ రాజు గారు వెంటనే కొన్ని డబ్బులు ఇచ్చారు అని విజయ్ దేవరకొండ తెలియజేశాడు. సాధారణంగా దిల్ రాజు అయితే ముందుగానే ఏ హీరోకి కూడా అడ్వాన్స్ ఇవ్వడు. స్క్రిప్ట్ ఓకే అయితేనే హీరో కైనా దర్శకుడు కైనా అడ్వాన్స్ ఇస్తాడు. ఈ విషయం ఇండస్ట్రీలో అందరికీ తెలుసు. ఇక విజయ్ దేవరకొండ అలా అడగగానే దిల్ రాజు ఇచ్చేశారట. విజయ్ చెప్పిన ఆ విషయాన్ని దిల్ రాజు అంగీకరిస్తూ ఆ టైంలో విజయ్ అడగగానే ఇచ్చేసాను అని అందులో పెద్దగా ఆలోచించలేదని అన్నాడు. ఇక ఇలాంటి మంచి హీరోతో సినిమా చేస్తున్నందుకు చాలా హ్యాపీగా ఉంది.. మంచి బాండింగ్ తో సినిమా కొనసాగింది అని అన్నారు. అలాగే విజయ్ తో మరో రెండు సినిమాలు చేయడానికి కూడా అగ్రిమెంట్ చేసుకున్నట్లు దిల్ రాజు వివరణ ఇచ్చాడు.



# గుండె బద్దలు కొట్టిన బుట్టబొమ్మ

పూజా హెగ్డే బాయ్ ఫ్రెండ్ అంటూ గత కొన్ని రోజులుగా బీ టౌన్‌లో వార్తలు వస్తూనే ఉన్నాయి. రోహన్ మెహ్రాతో పూజా హెగ్డే కనిపించే వీడియోలతో రకరకాల రూమర్లు పుట్టుకొచ్చాయి. కానీ తామిద్దరం మంచి స్నేహితులమని పూజా హెగ్డే చెబుతుంటుందట. పూజా హెగ్డే జోరు ఇప్పుడు తెలుగులో తగ్గింది. వరుసగా ఫ్లాపులు రావడంతో పూజా హెగ్డేను తెలుగు మేకర్లు పక్కన పెట్టేసినట్టుగా కనిపిస్తోంది. ఇక తమిళంలోనూ ఈ బుట్టబొమ్మకు అంతగా ఆఫర్లు రావడం లేదనిపిస్తోంది. ఇక పూజా హెగ్డేకు అంతో ఇంతో బాలీవుడ్‌లోనే ప్రాజెక్టులు వస్తున్నాయి. సల్మాన్ ఖాన్‌తో చేసిన చిత్రం డిజాస్టర్ అయింది. విజయ్ బీస్ట్ కూడా బెడిసి కొట్టేసింది. తెలుగులో అయితే హిట్టు కొట్టి చాలా రోజులు అవుతోంది. ఇక సినిమాల సంగతి పక్కన పెడితే.. పూజా హెగ్డే తన అందాలతో నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతోంది.

ఇక ఇప్పుడు పూజా హెగ్డే బాయ్ ఫ్రెండ్ అంటూ నెట్టింట్లో చర్చలు జరుగుతున్నాయి. గత మూడు నాలుగేళ్లుగా పూజా హెగ్డే బాయ్ ఫ్రెండ్ ఎవరనేదానిపై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. తారా సుతారియ ఎక్స్ బాయ్ ఫ్రెండ్ రోహన్ మెహ్రాతో ఆ మధ్య బీ టౌన్‌లో బాగానే కనిపించింది పూజా హెగ్డే. దీంతో ఈ ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, డేటింగ్ చేస్తున్నారని అంతా అనుకున్నారు. కానీ ఆ ఇద్దరూ మంచి ఫ్రెండ్స్ మాత్రమే అని తరువాత వార్తలు వచ్చాయి. మళ్లీ ఇన్ని రోజులకు ఈ ఇద్దరి మీద చర్చలు జరుగుతున్నాయి. నెట్టింట్లో ప్రస్తుతం ఒక వీడియో బాగానే ట్రెండ్ అవుతోంది. ఇది పాతదా? కొత్తదా? అన్న విషయం క్లారిటీ లేదు. కానీ అతను మాత్రం పూజా హెగ్డే బాయ్ ఫ్రెండ్ అంటూ కామెంట్లు కనిపిస్తున్నాయి. దీంతో పూజా హెగ్డే ఫ్యాన్స్ బ్రోకెన్ హార్ట్ సింబల్స్‌ను షేర్ చేస్తున్నారు. ఎంత పని చేశావ్ బుట్టబొమ్మ అంటూ తెగ తల్లడిల్లిపోతోన్నారు. ప్రస్తుతం కారులో పూజా హెగ్డే, అతగాడు ఉన్న వీడియో మాత్రం చక్కర్లు కొడుతోంది.





# నిండిపోయిందన్న అనుపమ


టిల్లు స్క్వేర్ సినిమాకు థియేటర్లో అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. చూస్తుంటే వీకెండ్‌లోనే అన్ని ఏరియాల్లోనే బ్రేక్ ఈవెన్ కొట్టేలా ఉంది. నిర్మాత నాగవంశీ అన్నట్టుగా ఈ మూవీ వంద కోట్ల క్లబ్బులో జాయిన్ అయ్యేలా ఉంది. ఇప్పటికే దగ్గరదగ్గరగా యాభై కోట్ల గ్రాస్ మార్క్‌ను టిల్లు గాడు తన జేబులో వేసుకున్నాడని తెలుస్తోంది.

అనుపమ ప్రస్తుతం టిల్లు స్క్వేర్ సక్సెస్‌తో ఫుల్ జోష్‌లో ఉందనిపిస్తోంది. అనుపమకు ఇది చాలా కొత్త పాత్ర. ఎప్పుడూ అనుపమ పక్కింటి అమ్మాయిలా, పద్దతైన పాత్రల్లో కనిపిస్తూ ఉండేది. కానీ మొదటి సారిగా తన హద్దుల్ని చెరిపేసుకుంది. రొమాంటిక్ సీన్లలో రెచ్చిపోయింది. లెక్కలేనన్ని లిప్ లాక్‌లు పెట్టేసింది. ఇక బోల్డ్ సీన్లకు కొదువే లేకుండాపోయింది. తన కెరీర్‌లోనే ఇదొక భిన్నమైన, టర్నింగ్ పాయింట్ లాంటి కారెక్టర్‌ను అనుపమ పోషించింది. ఈ మూవీ హిట్టయింది కాబట్టి.. ఇకపై అనుపమకు ఇలాంటి రోల్స్ బాగానే వస్తాయి.

పైగా తాను మొదటి సారి చేసిన ఈ ప్రయోగానికి మంచి స్పందన వస్తుండటంతో అనుపమ కూడా ఫుల్ ఖుషీ అవుతున్నట్టుగా ఉంది. ఇక టిల్లు స్క్వేర్‌కు వస్తున్న స్పందన చూసి యూనిట్ కూడా హ్యాపీగానే ఉన్నట్టుగా ఉంది. ఇక ఈ మూవీకి మంచి కలెక్షన్లు వస్తున్నాయి. చూస్తుంటే వీకెండ్‌లోనే ఈ మూవీ బ్రేక్ ఈవెన్ అవుతుందని అంటున్నారు. ఇప్పటికే చాలా ఏరియాల్లో బ్రేక్ ఈవెన్‌కు దగ్గరగా వచ్చిందని అంటున్నారు. ఇక సండే కలెక్షన్ల కూడా కలిపితే చాలా చోట్ల బ్రేక్ ఈవెన్ అవుతుందని చెబుతున్నారు.

ఇక ఈ మూవీని థియేటర్లో చూసి అన్ని వర్గాల ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తున్నారు. రొమాంటిక్ సీన్లకు ఓ తాత ముసిముసి నవ్వులు నవ్వుతూ, సిగ్గు పడ్డ వీడియో ఒకటి బాగానే ట్రెండ్ అయింది. ఈ వీడియో చివరకు అనుపమ వద్దకు చేరుకుంది. ఈ వీడియో చూసి గుండె నిండిపోయిందన్నట్టుగా ఆమె తన ఇన్ స్టా స్టోరీలో పెట్టేసుకుంది. టిల్లు స్క్వేర్ సినిమా బ్లాక్ బస్టర్ దిశగా వెళ్తుండటంతో మూడో పార్టుని కూడా మేకర్లు అనౌన్స్ చేశారు. టిల్లు క్యూబ్ ఉంటుందని నిర్మాతలు ప్రకటించారు. డీజే టిల్లులో రాధికగా నేహా శెట్టి, టిల్లు స్క్వేర్‌లో లిల్లీగా అనుపమ అదిరిపోయే పర్ఫామెన్స్‌లు ఇచ్చారు. మరి ఈ మూడో పార్టులో ఎవరు హీరోయిన్‌గా ఉంటారో చూడాలి.

# ప్లానింగ్‌కి తిరుగు ఉంటుందా..?



రాజమౌళి మహేష్ కాంబో సినిమాకు డైలాగ్స్ ని సాయి మాధవ్ బుర్రా రాస్తున్నారని తెలుస్తుంది. ఇంటర్నేషనల్ లెవెల్‌లో భారీ క్రేజ్ తెచ్చుకున్న రాజమౌళి తను చేయబోతున్న నెక్స్ట్ సినిమా కోసం పెద్ద ప్లానింగ్ లోనే ఉన్నాడని తెలుస్తుంది. రీసెంట్‌గా జపాన్‌లో స్పెషల్ ప్రీమియర్ కోసం వెళ్లిన రాజమౌళి అక్కడ తన తర్వాత సినిమా కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కోసం స్పెషల్ అప్డేట్ ఇచ్చి సర్ ప్రైజ్ చేశాడు. మహేష్‌తో తను సినిమా చేస్తున్నానని రాజమౌళి మన దగ్గర ఎక్కడ ప్రస్తావించలేదు కానీ జపాన్ ఆడియన్స్ కు ఆ విషయాన్ని కన్ఫర్మ్ చేశాడు. ఈ సినిమా కథ గురించి అప్పట్లో విజయేంద్ర ప్రసాద్ సౌత్ ఆఫ్రికా రైటర్ విల్బర్ స్మిత్ బుక్స్ ఆధారంగా మహేష్ సినిమా స్క్రిప్ట్ రాస్తున్నామని అన్నారు, ఫారెస్ట్ అడ్వెంచర్ గా రాబోతున్న ఈ సినిమా ఆడియన్స్ అంచనాలకు మించి ఉండేలా రాజమౌళి ప్లాన్ చేస్తున్నారట. జక్కన్న ప్లాన్ చేస్తే దానికి తిరుగు ఉండదు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది. రాజమౌళి మహేష్ కాంబో సినిమాకు డైలాగ్స్ ని సాయి మాధవ్ బుర్రా రాస్తున్నారని తెలుస్తుంది. ఆల్రెడీ సినిమాకు ఆయన మాటలు అందించారు. రాజమౌళి తెరకెక్కించే సన్నివేశానికి సాయి మాధవ్ బుర్రా మాటలు మరింత వెయిట్ తెచ్చేలా చేస్తాయి. ప్రస్తుతం సాయి మాధవ్ బుర్ర సినిమాకు డైలాగ్స్ రాసే పనిలో ఉన్నారని తెలుస్తుంది.˝ రాజమౌళి మహేష్ నిర్మాతలు త్వరలో ఒక ప్రెస్ మీట్ తో సినిమా గురించి డీటైల్స్ చెబుతారని తెలుస్తుంది. భారీ యాక్షన్ మూవీగా రాబోతున్న ఈ సినిమా కోసం మహేష్ ఇప్పటికే తన కొత్త లుక్ కోసం ప్రయత్నిస్తున్నాడు. మహేష్ ని ఇప్పటివరకు ఎవరు చూపించని విధంగా రాజమౌళి చూపించబోతున్నారని అర్థమవుతుంది. ట్రిపుల్ ఆర్‌తో ఇంటర్నేషనల్ మార్కెట్ ని టచ్ చేసిన రాజమౌళి మహేష్ సినిమాను హాలీవుడ్ ఆడియన్స్‌ని కూడా దృష్టిలో పెట్టుకుని తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తుంది. అంతేకాదు సినిమాను తన రెగ్యులర్ సినిమాల్లా 3, 4 ఏళ్లు కాకుండా త్వరగా ఫినిష్ చేసి రిలీజ్ చేయాలని చూస్తున్నాడు రాజమౌళి. కేవలం తెలుగు సినిమాలతోనే పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్న మహేష్ రాజమౌళి సినిమాతో నేషనల్ లెవెల్ లో కాదు పాన్ వరల్డ్ లెవెల్‌లో సెన్సేషన్ సృష్టిస్తాడని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. అందుకే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుందా అని సూపర్ స్టార్ ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు.

# చూసుకోరు వెధవలు!..

మెగాస్టార్ చిరంజీవి తన మిడిల్ క్లాస్ కష్టాలు.. మిడిల్ క్లాస్ థాట్స్‌ని చెప్పుకొచ్చాడు. ఇక తనకు ఫ్యామిలీ స్టార్ అంటే తన తండ్రిగారే అని చెప్పుకొచ్చాడు. ఇక మిడిల్ క్లాస్ గురించి చెబుతూ చిరంజీవి అన్న మాటలు నెట్టింట్లో బాగానే వైరల్ అవుతోన్నాయి. విజయ్ దేవరకొండ, చిరంజీవి కలిసి డీఎంఎఫ్ (డిజిటల్ మీడియా ఫెడరేషన్) ఈవెంట్‌లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆదివారం ఏర్పాటు చేసిన ఈ ఈవెంట్‌లో విజయ్ ఎన్నో ప్రశ్నలను సంధించగా.. వాటికి చిరు ఎంతో ఫన్నీగా సమాధానాలు ఇచ్చారు. ఇక మిడిల్ క్లాస్ మెంటాలిటీస్ అంటూ విజయ్ తీసిన టాపిక్ ఎంతో సరదాగా సాగింది. ఈ స్థాయికి వచ్చినా కూడా షాంపు బాటిల్ చివర్లో.. నీళ్లు పోసి.. షేక్ చేసి వాడుకుని.. వదిలేస్తాను అంటూ విజయ్ దేవరకొండ చెప్పుకొచ్చాడు. ఇక చిరంజీవి సైతం ఇలాంటి పనులే చేస్తుంటాడట. విజయ్ అలా తన పద్దతుల గురించి చెబుతూ చిరంజీవి ఫుల్ ఎగ్జైట్ అయ్యాడు. తాను కూడా అలానే చేస్తానంటూ చెప్పుకొచ్చాడు. షాంపుని అలానే వాడుతానని, కొత్త సబ్బు, పాత సబ్బుని కలిపి ఓ సబ్బుగా కంప్రెస్ చేసి వాడుతాను అని తెలిపాడు. ఇంట్లో లైట్లు ఆన్ చేసి పెడుతారు.. గీజర్ ఆన్ చేసి పెడుతుంటారు.. అవన్నీ తానే ఫోన్ నుంచి ఆపరేట్ చేసి బంద్ చేస్తానని చెప్పుకొచ్చాడు. మొన్నే రామ్ చరణ్ బ్యాంకాక్ ఏటో వెళ్లాడు.. వెళ్లేటప్పు డు రూంలో లైట్లు ఆన్ చేసి వెళ్లాడు.. వెధవలు ఆన్ చేయరు అని.. తానే ఫోన్ నుంచి ఆపరేట్ చేసి వాటిని ఆఫ్ చేశానంటూ చిరంజీవి ఫన్నీగా చెప్పుకొచ్చాడు. ఇలాంటి మిడిల్ క్లాస్ మెంటాలిటీ అవసరం అని, అన్నీ పొదుపుగా వాడుకోవాలని, కరెంటు, నీరు అన్నీ చాలా ముఖ్యమైనవని తెలిపాడు. ప్రస్తుతం బెంగళూరులోని ఫాంహౌస్‌లోనూ ఇంకుడు గుంతలు కట్టించానని, బెంగళూరు నీటి కష్టాలు వచ్చాయని.. అందుకే ముందు జాగ్రత్త తీసుకోవాలని సూచించాడు.



రష్మిక మందన్న రెండు మూడు లేడీ ఓరియంటెడ్ సినిమాలను కూడా చేస్తున్న విషయం తెల్సిందే. పుష్ప మరియు యానిమల్ సినిమాలతో పాన్ ఇండియా స్టార్ డమ్ దక్కించుకున్న రష్మిక మందన్న ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. ఇప్పటికే పుష్ప 2 సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు తమిళంలో ధనుష్‌కి జోడీగా ఒక సినిమా లో, హిందీలో ఒకటి రెండు సినిమాల్లో నటిస్తోంది. ఇంత బిజీగా ఉన్న రష్మిక మందన్న కొన్నాళ్లుగా వర్కౌట్స్ మానేశాను... మళ్లీ మొదలు పెట్టాను అంటూ ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇప్పుడు రష్మిక మందన్న రెండు మూడు లేడీ ఓరియంటెడ్ సినిమాలను కూడా చేస్తున్న విషయం తెల్సిందే. సోషల్ మీడియా లో రెగ్యులర్ గా పోస్టులు పెట్టే రష్మిక తాజాగా ఆసక్తికర పోస్ట్ షేర్ చేసింది. తన పెట్ డాగ్ ను బెడ్ పై పడుకోబెట్టుకుని సోషల్ మీడియాలో ఆ ఫోటోను షేర్ చేసింది. నా ఉదయం ఈమెతో చాలా

# మరీ అంత ప్రేమ ఏంటి శ్రీవల్లి...!


బెస్ట్ గా మారుతుంది అంటూ ఈ ఫోటోకు రష్మిక మందన్న లవ్ ఈమోజీని షేర్ చేసి మరీ కామెంట్ చేసింది. అందమైన ఈ ఫోటోకి నెటిజన్స్ క్యూట్ గా ఉందంటూ తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఒక పెట్ డాగ్‌పై ఇంత అభిమానం, ప్రేమ ఏంటి అమ్మడు అంటూ చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థాయిలో ఒక పెట్‌ను ప్రేమించిన సెలబ్రి టీని మేము చూడలేదు అంటూ కొందరు సోషల్ మీడియాలో మాట్లాడుకుంటూ ఉన్నారు. మొత్తానికి రష్మిక తన పెట్ లవ్ ను ఇలా చూపించి అందరిని ఆశ్చర్య పరిచింది. రష్మిక మందన్న బాలీవుడ్ లో చేసిన గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచినా కూడా యానిమల్ సినిమాతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ ను సొంతం చేసుకుంది. దాంతో కచ్చితంగా ముందు ముందు హిందీలో సినిమాలు చేసే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి.

# ఇంటర్నేషనల్ లెవల్లో



సూపర్ స్టార్ మహేష్ బాబు 'గుంటూరు కారం' సినిమా ఈ ఏడాది సంక్రాంతికి రిలీజై ఫర్వాలేదనిపించింది. త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా థియేటర్లో కంటే ఓటీటీలో పెద్ద హిట్ అవ్వడం విశేషం. ఇక ఈ చిత్రంలో కుర్చీ మడతపెట్టి సాంగ్ మాత్రం ఓ ఊపు ఊపేసింది. ఇందులో మహేష్ బాబు-శ్రీలీల వేసిన స్టెప్పులకి థియేటర్లు దద్దరిల్లిపోయాయి. ఇక సోషల్ మీడియాలో అయితే ఈ పాటకి కుర్రాళ్లు అందరూ తెగ స్టెప్పులేశారు. అయితే తాజాగా ఈ పాట మరో అరుదైన గుర్తింపు కూడా దక్కించుకుంది.

గ్లోబల్ స్థాయిలో... తాజాగా కుర్చీ మడతపెట్టి సాంగ్‌ను అమెరికాలోని హ్యూస్టన్‌లో ప్లే చేశారు. అక్కడ టయోటా సెంటర్‌లో జరిగిన (నేషనల్ బాస్కెట్ బాల్ అసోసియేషన్) గేమ్ హాఫ్‌టైమ్‌లో ఈ పాటకి కొంతమంది డ్యాన్స్ చేశారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# మరో శివుడు..

పోస్టర్ తోనే కిక్ ఇచ్చారుగా! ప్రస్తుతం మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ భక్త కన్నప్పలో కూడా శివ భక్తుడి జీవిత చరిత్రగా తెరకెక్కుతోంది. టాలీవుడ్ లో దేవుళ్ల చరిత్రతోపాటు వివిధ అంశాల ఆధారంగా ఇప్పటికే అనేక సినిమాలు తెరకెక్కిన విషయం తెలిసిందే. వాటిలో చాలా మూవీలు సూపర్ హిట్ అయ్యాయి. ఇప్పటికీ ఎవర్ గ్రీన్ గా ఉంటాయి. అయితే శివుడి పాత్రతో ఇప్పుడు మరికొన్ని సినిమాలు రాబోతున్నాయి. ప్రస్తుతం మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ భక్త కన్నప్పలో కూడా శివ భక్తుడి జీవిత చరిత్రగా తెరకెక్కుతోంది. అందులో ప్రభాస్ శివుడిగా కనిపించబోతు న్న విషయం తెలిసిందే. ఇప్పుడు టాలీవుడ్ లో శివుడి కాన్సెప్ట్ తో మరో సినిమా తెరకెక్కుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన అభిషేక్ పిక్చర్స్.. కొత్త మూవీ అనౌన్స్ చేసింది. ఎలాంటి వివరాలు వెల్లడించకుండా నేరుగా ప్రీ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేసింది. తెలుగు కొత్త సంవత్సరం ఉగాది పండుగ రోజు అంటే ఏప్రిల్ 9వ తేదీన సినిమా టైటిల్ ను ప్రకటించనున్నట్లు అభిషేక్ పిక్చర్స్ వెల్లడించింది. "స్మరామి నారాయణ తత్వ మవ్యయం.. ఓ గంభీరమైన సాహసం జరుగుతోంది. సినిమాటిక్ అనుభవాన్ని ఆస్వాదించడానికి సిద్ధంగా ఉండండి. థండర్ స్టూడియోస్ తో కలిసి మా ప్రొడక్షన్ నెం.9ను ఇక్కడ ఆవిష్కరిస్తున్నాం. ఏప్రిల్ 9న టైటిల్ ప్రకటన కోసం చూస్తూనే ఉండండి" అంటూ సోషల్ మీడియాలో అభిషేక్ పిక్చర్స్ సోమవారం షేర్ చేసింది. దీంతోపాటు ఎలక్ట్రిఫియింగ్ పోస్టర్‌ను షేర్ చేసింది. పోస్టర్‌లో భీకరమైన అవతారంలో ఉన్న శివుడు.. కొత్త విశ్వంలోకి ప్రవేశిస్తున్నట్లు కనిపిస్తున్నారు. నేలపై అంతా పుర్రెలు ఉండగా.. చుట్టూ అగ్నికీలలు వ్యాపిస్తున్నాయి. అక్కడికి కాస్త దూరంలో మంచు పర్వతం ఉంది. శివుని ముఖాన్ని చూపించలేదు మేకర్స్. కానీ చాలా కోపంగా ఉన్నట్లు మాత్రం కనిపిస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాతో ఆడియన్స్ ను సరికొత్త ఫాంటసీ ప్రపంచంలోకి తీసుకెళ్లనున్నారు నిర్మాత అభిషేక్ నామా.

# మస్క్ పేరుతో మోసం.. రూ.41 లక్షలు పోగొట్టుకున్న మహిళ




టెక్నాలజీ పెరుగుతున్న తరుణంలో సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఎక్కువైపోయాయి. గతంలో ఇలాంటి సంఘటనలు కోకొల్లలుగా వెలుగులోకి వచ్చాయి. ఇప్పుడు తాజాగా మరో సంఘటన తెరమీదకు వచ్చింది. ఈ ఘటనలో ఏకంగా 'ఇలాన్ మస్క్' పేరుతో మోసం చేశారు. మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. సౌత్ కొరియాకు చెందిన ఒక మహిళను ఓ వ్యక్తి ఇలాన్ మస్క్ పేరుతో మోసం చేసి, ఆమె దగ్గర నుంచి ఏకంగా రూ. 41 లక్షలు కాజేశారు. జియోంగ్ జిసన్ అనే మహిళ ఈ డబ్బు పోగొట్టుకున్నట్లు తెలిసింది. నిజానికి జియోంగ్ జిసన్ ఇలాన్ మస్క్ జీవిత చరిత్ర చదివి, ఆయనకు పెద్ద అభిమానిగా మారిపోయింది. అయితే ఒక వ్యక్తి ఈమె ఇన్‌స్టాగ్రామ్‌ను ఇలాన్ మస్క్ పేరుతో ఉన్న అకౌంట్ ఫ్రెండ్స్ లిస్టులో యాడ్ చేసాడు. మొదట్లో అతడు మస్క్ అంటే నమ్మలేదు, కానీ అతడు మాట్లాడే మాటలు.. పనిచేసే ప్రదేశానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేసేవాడు. అప్పుడప్పుడు తన పిల్లల గురించి కూడా మాట్లాడేవాడు. ఇవన్నీ ఆ మహిళను నమ్మేలా చేసాయి. మస్క్ పేరుతో పరిచయమైన వ్యక్తి ఆ తరువాత మహిళను (జియోంగ్ జిసన్) ప్రేమిస్తున్నట్లు చెప్పాడు. ఒక సారి వీడియో కాల్ చేసి మాట్లాడినట్లు కూడా సమాచారం. దీనికి డీప్‌ఫేక్ టెక్నాలజీ ఉపయోగించినట్లు మ్యానేజ్ చేసినట్లు తెలుస్తోంది. ఇలా మాటలు సాగుతున్న కొంత కాలానికి స్కామర్ చివరికి 70 మిలియన్ కొరియన్ వోన్ లేదా 50,000 డాలర్లను పెట్టుబడిగా పెట్టమన్నాడు. తన వల్ల అభిమానులు ధనవంతులైతే.. నేను చాలా సంతోషిస్తానని స్కామర్ నమ్మబలికాడు. దీనికి సరేనన్న మహిళ స్కామర్ చెప్పిన డబ్బు పంపింది. చివరికి మోసపోయినట్లు తెలుసుకుంది. నిజానికి ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి మోసాలు జరగటం కొత్తేమీ కాదు. 2022 జనవరి నుంచి జూన్ మధ్యలోనే ఏకంగా 280 నేరాలు (సైబర్) జరిగినట్లు, దీని ద్వారా చాలా డబ్బు మోసపోయినట్లు సియోల్‌లోని కొరియా యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో తెలిసింది. మోసపోయినవారిలో 71.4 శాతం మంది మహిళలే ఉండటం ఇక్కడ గమనించదగ్గ విషయం. ఇవన్నీ ఆ మహిళను నమ్మేలా చేసాయి. మస్క్ పేరుతో పరిచయమైన వ్యక్తి ఆ తరువాత మహిళను (జియోంగ్ జిసన్) ప్రేమిస్తున్నట్లు చెప్పాడు.

# ఇబ్బడిముబ్బడిగా క్రెడిట్ కార్డుల వాడకం దేశంలో 10.2 కోట్ల కార్డులు....!

క్రెడిట్ కార్డు వ్యయాలు రికార్డ్ స్థాయిలో పెరిగాయి. 2024 మార్చిలో తొలిసారి ఆన్‌లైన్‌లో క్రెడిట్ కార్డుల ఖర్చులు రూ. 1,04,081 కోట్ల మార్క్‌ను అధిగమించాయి. 2024 ఫిబ్రవరిలోని రూ. 94,774 కోట్లతో పోలిస్తే 10 శాతం పెరగ్గా.. 2023 మార్చిలో నమోదైన రూ. 86,390 కోట్ల వ్యయాలతో పోలిస్తే ఏకంగా 20 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. చిన్న కొనుగోళ్లకూ క్రెడిట్ కార్డులను వినియోగిస్తుండటంతో వీటి పరిమాణం గణనీయంగా పెరిగింది. దీంతో ఆన్‌లైన్‌లోనూ కొనుగోళ్లు రికార్డ్ స్థాయిలకు చేరుతున్నాయి. దేశంలో క్రెడిట్ కార్డుల సంఖ్య 10.2 కోట్లకు చేరింది. గతేడాదితో పోలిస్తే దాదాపు 20 శాతం పెరిగింది. క్రెడిట్ కార్డులతో ఆఫ్‌లైన్‌లో జరిగే పాయింట్ ఆఫ్ సేల్ (పిఒఎస్) లావాదేవీలూ భారీగానే పెరిగాయి. 2023 మార్చిలో రూ. 50,920 కోట్లుగా ఉన్న ఆఫ్‌లైన్‌లో క్రెడిట్ కార్డుల వ్యయాలు.. గడిచిన నెలలో19 శాతం పెరిగి రూ. 60,378 కోట్లకు చేరాయి. మొత్తంగా క్రెడిట్ కార్డ్ లావాదేవీలు 20 శాతం పెరిగి రూ. 1,64,586 కోట్లకు చేరాయి. క్రెడిట్ కార్డుల జారీలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 20.2 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానంలో ఎస్‌బిఐ 18.5 శాతం, ఐసిఐసిఐ బ్యాంక్ 16.6 శాతం, యాక్సిస్ బ్యాంక్ 14 శాతం, కొటాక్ మహీంద్రా బ్యాంక్ 5.8 శాతం చొప్పున వాటాలు కలిగి ఉన్నాయి.




# బీజింగ్ ఆటోషో జిగేల్...!



చైనాలో అతిపెద్ద వాహన ప్రదర్శన 'బీజింగ్ ఆటో షో' గురువారం ప్రారంభమైంది. ఇందులో మొత్తం 117 కొత్త మోడళ్లు ప్రదర్శించనున్నారు. కొత్త ఇంధన వాహనాలు 278 చూపుతారు. మే నెల ప్రారంభం వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో అంతర్జాతీయ వాహన తయారీసంస్థలు, ఈవీ అంకురాలు కొత్త మోడళ్లు, కాన్సెప్ట్ కార్లను ఆవిష్కరించనున్నాయి ఏఐ ఆధారిత ఆన్‌లైన్ అనుసంధాన కార్లు, ఆటోనమస్ డ్రైవింగ్ కార్లు, హైబ్రిడ్‌లు.. విద్యుత్ కార్లు సందడి చేయనున్నాయి. చైనా అతిపెద్ద ఈవీ కంపెనీ బీవైడీ.. రెండు 'డ్యూయల్ మోడ్' ప్లగిన్ కార్లను గురువారం ఆవిష్కరించింది. ఇవి బ్యాటరీతో నడుస్తాయి. లేదంటే హైబ్రిడ్ కారుగా మారతాయి. యాంగ్‌వాంగ్ బ్రాండ్‌లో 1,40,000 డాలర్ల శ్రేణిలో ఒక హైబ్రిడ్ ఆఫ్ రోడ్ ఎస్‌యూవీ(యూ8)నీ ప్రదర్శించింది. ఇంటెలిజెంట్ బాడీ కంట్రోల్ సిస్టమ్ ఫీచరుతో బీవైడీ తీసుకొస్తున్న యూ7 సైతం మెరిసింది. తన సరికొత్త విద్యుత్తు ప్లాట్‌ఫాంపై నిర్మితమైన తొలి విద్యుత్ వాహనం ఓషియన్-ఎమ్‌ను 20,699-27598 డాలర్ల శ్రేణిలో తీసుకురానున్నట్లు బీవైడీ ప్రకటించింది. షియోమీ తన ఎస్‌యూ7ను ప్రదర్శించింది. ఈ కారుకు ఇప్పటికే 75000 ఆర్డర్లు వచ్చాయి. నిస్సాన్ రెండు బ్యాటరీలతో ఈవీ కాన్సెప్ట్ కార్లను, రెండు ప్లగ్ ఇన్ పెట్రోల్-ఎలక్ట్రిక్ హైబ్రిడ్స్‌ను ఆవిష్కరించింది. మాజ్డా సంస్థ ఈజడ్-6ను పరిచయం చేసింది. ఇది పూర్తి బ్యాటరీ ఈవీ లేదా ప్లగ్ ఇన్ హైబ్రిడ్ రూపంలో లభిస్తుందని తెలిపింది. ఒకసారి ఛార్జింగ్ బ్యాటరీ వర్షన్ 600 కి.మీ., ప్లగ్ ఇన్ హైబ్రిడ్ వర్షన్ 1,000 కి.మీ. ప్రయాణిస్తుందని కంపెనీ తెలిపింది. టెస్లా మరోసారి ఈ ప్రదర్శనకు గైర్హాజరైంది.

# కుటుంబాలు అప్పులపాలు...!



**హైదరాబాద్ :** మోదీ పాలనలో పేద, మధ్యతరగతి కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. ప్రజల పొదుపు సామర్థ్యం కనీవినీ ఎరుగని రీతిలో పడిపోయింది. ఫలితంగా భారత ఆర్థిక వ్యవస్థ సంక్షోభం అంచుకు చేరే ప్రమాదం దాపురించింది. ఈ మేరకు ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోతీలాల్ ఓస్వాల్ తాజా సర్వేలో పేర్కొన్న కీలక అంశాలను విశ్లేషిస్తే అర్థమవుతున్నది. ఒకవైపు ప్రజల ఆదాయంతో పాటు పొదుపు సామర్థ్యం తగ్గడం, ఇదే సమయంలో రుణాల భారం పెరగడంతో దేశంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోయిందని మోతీలాల్ ఓస్వాల్ నివేదికలో ఆందోళన వ్యక్తం చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం ముగింపు నాటికి స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో కుటుంబాల అప్పు స్థాయి 39.1 శాతానికి చేరినట్టు వెల్లడించింది. 2021-22 నాలుగో త్రైమాసికంలో ఈ అప్పుల స్థాయి 38.6 శాతంగానే ఉన్నదని, ఏటికేడూ 16.5 శాతం వృద్ధితో ప్రస్తుతం దాదాపు 40 శాతానికి చేరువైనట్టు వివరించింది. ఇక, నిత్యావసరాలు, స్కూల్ ఫీజులు, సేవలు ఇలా అన్ని రంగాల్లోనూ వస్తు ఉత్పత్తుల ధరలు పెరుగుతుండటంతో ప్రజల పొదుపు సామర్థ్యం క్రమేణా తగ్గిపోతున్నదని నివేదిక వెల్లడించింది. ప్రధానంగా టెలికం, ఆటో, ఇంధనం, ఎఫ్ఎంసీజీ రంగాల్లో ధరాఘాతం.. వినియోగదారుల జేబులకు చిల్లులు పెడుతున్నట్టు అంచనా వేసింది.

# ఆర్‌డీలపై 9.10%, ఎఫ్‌డీలపై 8.65% వడ్డీ.. పెట్టుబడిదారులకు తిరుగులేని ఆప్షన్



ఇటీవల ప్రముఖ నాన్-బ్యాంక్ రుణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) డిజిటల్-ఓన్లీ రికరింగ్ డిపాజిట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లను ప్రారంభించింది. వీటిని శ్రీరామ్ వన్ యాప్ అలాగే అధికారిక కంపెనీ వెబ్‌సైట్ ద్వారా సబ్‌స్క్రయిబ్ చేసుకోవచ్చని ప్రకటించింది. ఇది ఏప్రిల్ 22 నుంచి అమలవుతోంది. దీనిలో వడ్డీ ఎంత? ప్రయోజనాలు ఎలా ఉంటాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పాటు రికరింగ్ డిపాజిట్లు కూడా అత్యంత ప్రజాదరణ పొందుతున్నాయి. మంచి వడ్డీ రేటుతో పాటు నిర్దేశిత సమయానికి కచ్చితమైన రాబడిని అందిస్తాయి. అందుకే వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. ఇవి బ్యాంకులతో పాటు పోస్టాఫీసుల్లో కూడా అందుబాటులోకి ఉంటుంది. వీటిల్లో కన్నా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులతో పాటు నాన్ బ్యాంక్ లెండర్ల వద్ద అధిక వడ్డీ ఉండే అవకాశం ఉంటుంది. ఇటీవల ప్రముఖ నాన్-బ్యాంక్ రుణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) డిజిటల్-ఓన్లీ రికరింగ్ డిపాజిట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లను ప్రారంభించింది. వీటిని శ్రీరామ్ వన్ యాప్ అలాగే అధికారిక కంపెనీ వెబ్‌సైట్ ద్వారా సబ్‌స్క్రయిబ్ చేసుకోవచ్చని ప్రకటించింది. ఇది ఏప్రిల్ 22 నుంచి అమలవుతోంది. దీనిలో వడ్డీ ఎంత? ప్రయోజనాలు ఎలా ఉంటాయి. తెలుసుకుందాం రండి. సాధారణంగా ఎస్ఎఫ్ఎల్ నుంచి స్కీమ్లు ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ ప్లాన్‌లు లేదా రికరింగ్ డిపాజిట్ (ఆర్డీలు), ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్డీలు) %-% ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో లభిస్తాయని నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్బీఎఫ్సీ) ఒక విడుదలలో తెలిపింది.


ఆర్డీలపై వడ్డీ రేట్లు ఇలా.. ఎన్బీఎఫ్సీ వివిధ పదవీకాల ఆర్డీలపై విభిన్న వడ్డీ రేట్లను నిర్ణయించింది. 36 నెలల నుంచి 48 నెలల కాల వ్యవధిలో రికరింగ్ డిపాజిట్లపై, వడ్డీ రేటు అంతకు ముందు 8.60% ఉండగా.. ఇప్పుడు 9%గా పేర్కొంది.

# 10 భారతీయ భాషల్లో ఇండస్ యాప్‌స్టోర్ వాయిస్ సెర్చ్ ఫీచర్

భారత దేశంలోనే పుట్టి విస్తరిస్తున్న స్వదేశీ యాప్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫోన్‌పేకు చెందిన ఇండస్ యాప్‌స్టోర్ ఆంగ్లంతో పాటు 10భారతీయ భాషల్లో వాయిస్ సెర్చ్ ఫీచర్‌ను ప్రారంభించినట్టు ప్రకటించింది. ఈ వినూత్న ఫీచర్ యూజర్ ఎక్స్‌పీరియెన్స్‌ను రూపాంతరం చేసి, యూజర్లు తమకు నచ్చిన భాషలో వాయిస్ సెర్చ్ చేసి యాప్‌లను వెతికేందుకు వీలు కల్పిస్తుంది. వాయిస్ సెర్చ్ టెక్నాలజీ అనేది ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ అల్గారిథమ్‌ల సహకారంతో పని చేస్తుంది. భారతదేశంలోని ఇంటర్నెట్ యూజర్ బేస్‌లో దాదాపు 75శాతం మంది తమ మాతృభాషలోనే మాట్లాడుతారు. ఈ ఫీచర్ లాంచ్ గురించి ఇండస్ యాప్‌స్టోర్ సహ వ్యవస్థాపకుడు, సీపీఓ ఆకాష్ డోంగ్రే మాట్లాడుతూ.. కొత్త వాయిస్ సెర్చ్ ఫీచర్ అనేది అందరికీ అందుబాటులో ఉండి, అందరూ యాక్సెస్ చేసుకోగల యాప్ స్టోర్‌ను రూపొందించాలనే తమ ప్రయత్నంలో భాగమన్నారు. 82శాతం మంది స్మార్ట్‌ఫోన్ యూజర్లు వాయిస్ యాక్టివేటెడ్ టెక్నాలజీని వాడుతున్నారన్నారు. కాబట్టి ఆరు నుండి అరవై సంవత్సరాల వయస్సు గల వారి కోసం భారతీయ భాషల్లో ఈ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొస్తే, ఇది బలమైన చోదకశక్తిగా మారనుంది.

# ఈ సింపుల్ ప్లాన్ ఫాలో అయితే పదేళ్లలో కోటీశ్వరులవుతారు!

భవిష్యత్తులో ద్రవ్యోల్బణాన్ని కూడా అధిగమించేలా మీ పెట్టుబడి ఎంపిక ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. వచ్చే 5, 10 ఏళ్లలో ద్రవ్యోల్బణాన్ని అధిగమించేలా రాబడి ఉండే పెట్టుబడి ప్రారంభించాలని చెబుతున్నారు. అందుకు బెస్ట్ ఆప్షన్ అంటే మ్యూచువల్ ఫండ్స్ అని నిపుణులు వివరిస్తున్నారు. సంప్రదాయ పొదుపు పథకాలు ఈ ద్రవ్యోల్బణాన్ని అధిగమించలేవు. సంప్రదాయ పెట్టుబడి పథకాలు అంటే బ్యాంకులు, పోస్టాఫీసుల్లోని పథకాలు ఎప్పుడూ సురక్షితం. ఎందుకంటే వాటిల్లో రిస్క్ ఉండదు. నిర్దేశిత సమయంలో కచ్చితమైన రాబడిని అందిస్తాయి. అందుకే వాటిల్లో అధికంగా పెట్టుబడులు పెట్టేందుకు అందరూ మొగ్గుచూపుతారు. అయితే నిత్యం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మీ పొదుపు, పెట్టుబడి ప్రణాళిక లేకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు పడతారు. అంటే భవిష్యత్తులో ద్రవ్యోల్బణాన్ని కూడా అధిగమించేలా మీ పెట్టుబడి ఎంపిక ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. వచ్చే 5, 10 ఏళ్లలో ద్రవ్యోల్బణాన్ని అధిగమించేలా రాబడి ఉండే పెట్టుబడి ప్రారంభించాలని చెబుతున్నారు. అందుకు బెస్ట్ ఆప్షన్ అంటే మ్యూచువల్ ఫండ్స్ అని నిపుణులు వివరిస్తున్నారు.



# రేవంత్ రెడ్డివి ఆపద మొక్కులు.. ఆయన ఒట్లతో దేవుళ్లే పారిపోతున్నారు : కేటీఆర్



హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆపద మొక్కులు మొక్కుతున్నాడని, ఇచ్చిన మాట నిలుపుకోలేని అసమర్థ నాయకుడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆయన ఒట్లను వింటున్న దేవుళ్లు భయంతో పారిపోతున్నారని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాలో గెలవడం కూడా కష్టమే అని కేటీఆర్ పేర్కొన్నారు. తాను ఇంఛార్జ్ ఉన్న దగ్గర ఓడిపోతే పరువు పోతుందని రేవంత్ రెడ్డి ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులవి చిల్లర, ఉద్దెర మాటలు. ప్రభుత్వం చెప్పిన పథకాలకు సంబంధించి ఇప్పటిదాకా ఒక్క రూపాయి కూడా ఎవరి ఖాతాలోకి చేరలేదు. రూ. 500 బోనస్, నాలుగు వేల పెన్షన్, రైతు కూలీలకు రూ. 12,000, కౌలు రైతులకు రైతు భరోసా, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వీటిలో ఏ ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ నెరవేర్చలేదు. ప్రజలందరికీ కాంగ్రెస్ చెప్పిన మాటలు నమ్మి మోసపోయామని అర్థమైంది. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రజలంతా మళ్లీ మోసపోకుండా జాగ్రత్త పడాలి. దేవుళ్ళ సాక్షిగా ఒట్లు పెట్టి ప్రజలను మోసం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడు. ఆగస్ట్ 15న రుణమాఫీ అని మరోసారి రైతులను మోసం చేసే పని పెట్టుకున్నాడు. రేవంత్ రెడ్డిది మాట నిలుపుకున్న చరిత్ర కాదు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం అన్నాడు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా గెలుస్తామని చెప్పి ఓడిపోయిన తర్వాత మాట తప్పాడు అని కేటీఆర్ గుర్తు చేశారు.

# ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటితే.. కాళ్లు తంగెళ్లు దాటడం లేదు : కేసీఆర్

**నాగర్‌కర్నూల్ :** ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటితే.. కాళ్లు తంగెళ్ల దాటడం లేదని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు సెటైర్లు వేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'అయ్యా ముఖ్యమంత్రి ఇదేం పనయ్యా బాబు. నువ్వు కొత్తగా ఏమీ ఇవ్వకున్నా. నడిచినదాన్నే నడిపించవచ్చు కదా? ఇప్పుడు ఇంకోటి చెబుతున్నరు. మేం ఐదెకరాలకే రైతుబంధు ఇస్తున్నం అంటున్నరు. ఆరెకరాలోడు ఏం పాపం చేసిండు.. పదెకరాలోడు ఏం పాపం చేసిండు. రైతులంటే అంత చులకననా? 20-30 ఎకరాలు ఇయ్యం అంటే అదొకమాట. కనీసం పది, పదిహేను ఎకరాలకైనా ఇవ్వాలి కదా? ఇయ్యల్నా వద్దా? వీళ్ల అయ్య సొత్తు ఏమన్నా పోతదా? వీళ్ల జాగీరు పోతదా? ప్రజల సొమ్మే కదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇంత దుర్మార్గం ఎందుకు?**

'ప్రపంచంలో ఈ రోజు గవర్నమెంట్ సపోర్టు లేకుండా ఏ దేశంలో వ్యవసాయం జరుగతలేదు. అందుకే నా మెదడు కరగవెట్టి.. భారతదేశంలో ఎక్కడాలేని విధంగా రైతుబంధు తీసుకువచ్చినం. టంచన్‌గా పడుతుంటే.. టింగు టింగుమని మీ సెల్‌ఫోన్లు మోగుతుండే. బ్రహ్మాండంగా మీరు పంటలు పండించారు. ధాన్యపు రాశులు వచ్చినయ్. మీరు నడి ఇంట్లో పడుకొని ఉంటే.. పొద్దుగాల పోతే పొలం పారి కనిపిస్తుండే. ఎందుకు ఈ నాలుగైదు నెలలకు ఇంత దుర్మార్గం ఎందుకు? తెలంగాణ ప్రజలకు, కాంగ్రెస్‌కు పంచాయితీ పడ్డది. ప్రజల తరఫున మాట్లాడేందుకు పంజు ఎవరు? కేసీఆర్ కొట్లాడాలా? యుద్ధం చేద్దామా?' అని కేసీఆర్ ప్రశ్నించగా.. కొట్లాడుదాం.. యుద్ధం చేద్దామంటూ' జనం నినదించారు. 'మీ అందరికీ దండం పెట్టి ఒకటే మాట చెబుతున్నా. మీరు మద్దతు ఇవ్వండి. నా ప్రాణంపోయినా తెలంగాణ తెస్తా అని చెప్పి.. తెలంగాణ తెచ్చిన. మళ్లీ ఇవాళ నేను మిమ్మల్ని కోరుతున్నా. మీ తరఫున వాదించాలంటే.. దుర్మార్గపు కాంగ్రెస్ మెడలు వంచాలంటే నాకు మీ బలం ఇవ్వాలి' అన్నారు.




**అలంపూర్ బిడ్డనే గెలిపించాలి**

'ఇక్కడ చదువుకున్న మాజీ ఐపీఎస్ అధికారి మన ప్రవీణ్‌కుమార్ గెలవాలి. ప్రవీణ్ అల్లాటప్ప రాజకీయ నాయకుడు కాదు. మాజీ ఐపీఎస్ అధికారి. ఇప్పుడేం మాట అన్నడు. నాగర్ కర్నూల్ నియోజకవర్గాన్ని ప్రపంచంలో పెట్టే స్థాయికి తీసుకుపోయే బాధ్యత నాది అని ఆయన మాట్లాండిడు. ఆయన ఎవరో కాదు. అలంపూర్‌లో పుట్టిన బిడ్డ. సొంత గడ్డకు సేవ చేయాలని మీ ముందుకు వచ్చాడు. ఆయనకు మీ బలాన్ని ఇస్తే.. ప్రవీణ్‌కుమార్, నేను మిగతా బృందం అంతా కలిసి ఈ ముఖ్యమంత్రి మెడలు వంచి అన్ని హామీలు అమలు చేస్తామని మనవి చేస్తున్నా. ఆ చైతన్యం రావాలి. యువ సోదరులకు మనవి చేస్తున్నా. ఈ రాష్ట్రం, ఈ దేశం మీది.. బుద్ధితో ఆలోచన చేయాలి. ఓ ఒరవడిలో కొట్టుకుపోవద్దు. మీ భవిష్యత్తు, ఈ రాష్ట్రం ముఖ్యం. ఓట్లు, ఎన్నికలు, నాయకులు వస్తూ ఉంటున్నారు. పోతుంటారు. కానీ, మన బతుకులు నిజం. మన బతుకులు నిజంగా ఉండాలి' అని పిలుపునిచ్చారు.


# ధరలు ఎప్పుడు తగ్గుతాయో చెప్పిన ఆర్థిక మంత్రిత్వ శాఖ..!

న్యూఢిల్లీ: రుతుపవనాల సీజన్ తర్వాతే ఆహార వస్తువుల ధరలు తగ్గుతాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. నెలవారీ ఆర్థిక సమీక్ష నివేదికలో ప్రభుత్వం ఈ విషయాన్ని పేర్కొన్నది. భారత వాతావరణశాఖ ఈ సారి సాధారణం కంటే ఎక్కువగా వర్షాపాతం ఉంటుందని అంచనా వేసిన విషయం తెలిసిందే. వర్షాపాతం ఎక్కువ నమోదైతే పంటల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందని నివేదిక పేర్కొంది. వర్షాలతో దిగుబడులు అధికంగా వచ్చే అవకాశాలుంటాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ నెలవారీగా సమీక్షలో పేర్కొంది. భారత్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఫిబ్రవరిలో 8.7శాతం ఉండగా.. మార్చి నాటికి 8.5 శాతానికి తగ్గింది. ద్రవ్యోల్బణం పెరుగుదలకు కూరగాయలు, పప్పుల ధరలు పెరగడం ప్రధాన కారణం. అయితే, ధరల నియంత్రణకు కేంద్రం చర్యలు చేపట్టింగి. హోర్డింగ్స్‌ను నిరోధించడంతో పాటు స్టాక్ పరిమితులను నిర్ణయించడం, బఫర్ స్టాక్‌ను బలోపేతం చేస్తూ.. మార్కెట్‌కు విడుదల చేస్తూ వచ్చింది. అదే సమయంలో ఇతర దేశాలను నుంచి దిగుమతులను సైతం సులభతరం చేసింది. ధరలను కట్టి చేసేందుకు రిటైల్ అవుట్‌లెట్స్ ద్వారా క్రమబద్ధీకరించింది. పప్పు దినుసులను దిగుమతి చేసుకునేందుకు దీర్ఘకాలిక ఒప్పందాల కోసం బ్రెజిల్, అర్జెంటీనా ప్రభుత్వాలతో చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. బ్రెజిల్ నుంచి 20వేల టన్నులు పెసరపప్పు దిగుమతి కానున్నది. అర్జెంటీనా నుంచి కందుల దిగుమతి చర్చలు జరుపుతున్నది. ఈ చర్చలు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయి. అదే సమయంలో మొజాంబిక్, టాంజానియా, మయన్మార్ ప్రభుత్వాలతో పప్పుల దిగుమతికి ఒప్పందం కుదుర్చుకున్నది. ఇదిలా ఉండగా.. ఇటీవల క్రిసిల్ నివేదిక సైతం జూన్ తర్వాత కూరగాయలు తగ్గుతాయని పేర్కొంది. భారత వాతావరణ శాఖ నైరుతి రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసిందని పేర్కొంది. జూన్ వరకు సాధారణ ఉష్ణోగ్రతల కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తుందని నివేదిక తెలిపింది. దాంతో కూరగాయల ధరలు రాబోయే కొద్దిరోజులు పెరగవచ్చని చెప్పింది. ద్రవ్యోల్బణం ఫిబ్రవరి నెలలో 30శాతం నుంచి 28.3శాతానికి తగ్గింది. గతేడాదితో పోలిస్తే 8.4శాతం ఎక్కువగా. పెరుగుతున్న ధరలపై ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ గతంలో ఆందోళన వ్యక్తం చేసింది.



# హైదరాబాద్ వ్యక్తిని ముంచేసిన మోసగాళ్లు

హైదరాబాద్: ముంబై పోలీసులం, సిబిఐ అని చెప్పి మోసగాళ్లు ఓ 65 ఏళ్ల రిటైర్ వ్యక్తిని రూ. 35 లక్షల మేరకు శనివారం ముంచేశారు. మోసగాళ్ల నుంచి ఆ వ్యక్తికి కాల్ వచ్చింది. ఆధార్ కార్డుకు లింకయిన మీ మొబైల్ నుంచి అక్రమ అడ్వర్టయిజింగ్, వేధించే టెక్ట్స్ మెసేజీలు పబ్లిక్ కు వెళ్లయాని చెప్పారు. పైగా ఐపిసి సెక్షన్లు 67ఏ, 354ఏ, 499, 509 కింద కేసు నమోదు చేస్తామని బెదిరించారు. ఆ తర్వాత వారు ఒరిజినల్ మొబైల్ నంబర్ ను బ్లాక్ చేయమని, వెంటనే ముంబై పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయమని కూడా ఆ మోసగాళ్లు అతడితో చెప్పారు. అయితే బాధితుడు తాను ఎలాంటి కేసులో లేనని, పైగా వారు పేర్కొన్న మొబైల్ నంబర్ తనది కాదని కూడా వారికి తెలిపాడు. ఆ తర్వాత బాధితుడికి స్కయిప్ వీడియో కాల్ ఫేక్ సిబిఐ ప్రొఫైల్ నుంచి వచ్చింది. తాను అమాయకుడినని చెప్పినప్పటికీ, ఆ మోసగాళ్ల ఇంటరాగేషన్ కొనసాగించి, అతడి పేరును చెప్పబడిన క్రయిమ్ నుంచి తొలగించాలంటే తమకు సహకరించాలన్నారు. దానికి వారు నిజంగా సిబిఐ మనుషులేమో అనుకుని వివరాలన్నింటినీ ఆ మోసగాళ్లకు తెలిపాడు.



# 100% కుదరదు

న్యూఢిల్లీ : ఇవిఎంల ద్వారా పోలైన వోట్లను వివిప్యాట్ స్లిప్‌లతో నూరు శాతం సరిపోల్చాలని కోరుతూ దాఖలైన పిఐఎల్‌లను సుప్రీం కోర్టు శుక్రవారం కొట్టివేసింది. అదే సమయంలో ప్రస్తుత ఇవిఎం విధానాన్ని పటిష్ఠం చేసేందుకు ఎన్నికల కమిషన్ (ఇసి)కి సర్వోన్నత న్యాయస్థానం కొన్ని సూచనలు చేసింది. 'ప్రోటోకాల్స్, సాంకేతిక అంశాలను మేము విస్తృతంగా చర్చించాం%ద% అన్ని పిటిషన్లనూ కొట్టివేశాం' అని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. ఈ వివాదాస్పద అంశంపై తీర్పును బెంచ్ ఈ నెల 18న రిజర్వ్ చేసింది. ఇవిఎంలు, వివిప్యాట్ మెషీన్ నిర్వహణకు సంబంధించిన కొన్ని అంశాలపై వివరణల నిమిత్తం బెంచ్ ఆరు రోజుల తరువాత అంటే బుధవారం (24న) సీనియర్ ఇసి అధికారులను పిలిపించింది. అయితే, ఇవిఎం విధానం పటిష్ఠత కోసం ఇసికి బెంచ్ రెండు ఆదేశాలు జారీ చేసింది. 'ఒక ఆదేశం ఏమిటంటే, మే 1న లేదా ఆతరువాత ఇవిఎంలో సింబల్ లోడింగ్ ప్రక్రియ పూర్తి అయినప్పుడు సింబల్ లోడింగ్ యూనిట్ (ఎస్ఎల్‌యు)ను సీల్ చేసి, కంటైనర్లలో భద్రపరచాలి. అభ్యర్థులు, వారి ప్రతినిధులు సీల్‌పై సంతకం చేయాలి. ఎస్ఎల్‌యులు ఉన్న సీల్ చేసిన కంటైనర్లను ఫలితాల ప్రకటన తరువాత కనీసం 45 రోజుల పాటు ఇవిఎంలతో పాటు స్టోర్ రూమ్‌లలో ఉంచాలి. ఇవిఎంల విషయంలో వలె వాటిని తెరచి, పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలి' అని జస్టిస్ ఖన్నా తీర్పు వెలువరిస్తూ తెలియజేశారు. 'అత్యధిక వోట్లు వచ్చిన అభ్యర్థి తరువాత రెండు, మూడు స్థానాల్లో ఉన్న అభ్యర్థుల లిఖితపూర్వక అభ్యర్థనపై ఏదైనా ట్యాంపరింగ్ లేదా సవరణ కోసం ఫలితాల ప్రకటన అనంతరం ఇవిఎం తయారీ సంస్థల నుంచి ఇంజనీర్ల బృందంతో 5 శాతం ఇవిఎంలలో మెమరీ బర్న్ అయిన సెమీ కంట్రోలర్, అంటే కంట్రోల్ యూనిట్, బ్యాలట్ యూనిట్, వివిప్యాట్, అసెంబ్లీ నియోజకవర్గానికి, పార్లమెంటరీ నియోజకవర్గం అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించినవి పరిశీలించి, నిర్ధారించాలి' అని బెంచ్ ఆదేశించింది. 'అటువంటి అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు పోలింగ్ కేంద్రం లేదా వరుస సంఖ్య ద్వారా ఇవిఎంలను గుర్తించాలి. నిర్ధారణ సమయంలో అభ్యర్థులు అందరూ, వారి ప్రతినిధులు హాజరు కావాలంటే కావచ్చు. అటువంటి అభ్యర్థనను ఫలితాల ప్రకటన తేదీ తరువాత ఏడు రోజుల్లో చేయవలసి ఉంటుంది' అని సుప్రీం కోర్టు సూచించింది. 'జిల్లా ఎన్నికల అధికారి (డిఇఒ) ఇంజనీర్ల బృందాన్ని సంప్రదించి బర్న్ మెమరీ మైక్రో కంట్రోలర్ సాధికారతను, చెక్కుచెదరని స్థితిని నిర్ధారించవలసి ఉంటుంది. నిర్ధారణ ప్రక్రియ నిర్వహించిన అనంతరం సదరు నిర్ధారణకు అసలు ఖరీదు లేదా ఖర్చులను ఇసిఐ నోటిఫై చేస్తుంది. సదరు అభ్యర్థన చేసిన అభ్యర్థి ఆ ఖర్చులను చెల్లించాలి. ఇవిఎంలను ట్యాంపర్ చేసినట్లు కనుగొన్నప్పుడు ఖర్చులను వాపసు చేస్తారు' అని బెంచ్ ఆదేశించింది. వివిప్యాట్ స్లిప్‌ల లెక్కింపునకు ఎలక్ట్రానిక్ మెషీన్ ఉపయోగించాలని, ప్రతి పార్టీకి సంబంధించి సింబల్‌తో పాటు మనం బార్‌కోడ్ ఉపయోగించగలమా అనే సూచనను పరిశీలించాలని ఇసిని జస్టిస్ ఖన్నా కోరారు. ఆయన అభిప్రాయాలతో ఏకీభవిస్తూనే విడిగా తీర్పు వెలువరించిన జస్టిస్ దత్తా పిటిషనర్లకు ఒక విధమైన హెచ్చరిక చేశారు. 'సిస్టమ్‌లు లేదా సంస్థలను మదింపు వేయడంలో సమతూకం పాటిస్తూనే సిస్టమ్‌లో ఏ అంశాలపైనైనా అపనమ్మకం కలిగి ఉండడం అవాంఛిత విమర్శలకు దారి తీస్తుంది, పురోభివృద్ధిని అడ్డుకుంటుంది. దానికి బదులుగా, సిస్టమ్ విశ్వసనీయత, ప్రభావశీలత కొనసాగేందుకు, అర్థవంతమైన మెరుగుదలలకు అవకాశం కల్పిస్తూ దాఖలాలతో, సహేతుకతతో నిర్మాణాత్మక దృక్పథం అనుసరించడం ప్రధానం' అని జస్టిస్ దత్తా అన్నారు. వివిప్యాట్ స్లిప్‌లను నూరు శాతం ఇవిఎం వోట్లతో సరిపోల్చాలని పిటిషనర్ ప్రజాస్వామ్య సంస్కరణల సంస్థ (ఎడిఆర్) కోరింది.



# 99 శాతం హామీలను అమలు చేశాం: సిఎం జగన్

అమరావతి: తన పాదయాత్రలో చూసిన సమస్యలకు పరిష్కారంగా ఈ ఐదేళ్ల పాలన కొనసాగిందని ఎపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మా ప్రభుత్వం మేనిఫెస్టోను అమలు చేసి తీరు.. చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జగన్ తన పార్టీ మేనిఫెస్టో విడుదల సందర్భంగా మాట్లాడుతూ.. గత ఐదేళ్లలోనే మేనిఫెస్టోకు కావాల్సిన గుర్తింపు వచ్చిందన్నారు. మేనిఫెస్టో అంటే తమకు పవిత్రమైన గ్రంథం అని చెప్పారు. మేనిఫెస్టోను భగద్గీత, ఖురాన్, బైబిల్ గా భావించామన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి మేనిఫెస్టో పంపించామని అన్నారు. 2019 మేనిఫెస్టోలో 99 శాతం హామీలను అమలు చేశామని తెలిపారు. లంచాలు, అవినీతికి తావు లేకుండా రూ.2లక్షల 70వేల కోట్లను డిబిటి ద్వారా అందించామని చెప్పారు. ఈ 58 నెల్లలో సంక్షేమ పథకాలను డోర్ డెలివరీ చేశామన్నారు. ఏ నెలలో ఏ స్కీమ్ ఇస్తామో చెప్పి.. అమలు చేశామన్నారు. నాయకుడు ఇచ్చిన మాటలను నమ్మి ప్రజలు ఓటు వేస్తారు.. ఆ నమ్మకాన్ని నాయకుడు నిలబెట్టుకోవాలని ఆయన చెప్పారు. హామీలు అమలు చేసినా.. చేయకున్నా.. చంద్రబాబులా హామీలు ఇచ్చేదామని తనకు చాలా మంది చెప్పారని.. కానీ, సాధ్యమయ్యే హామీలే ఇచ్చి.. వాటిని అమలు చేసి.. ఒక హీరోలా ప్రజల్లోకి వెళ్తున్నామని సిఎం జగన్ అన్నారు.



# 9 ముఖ్య హామీలతో వైసిపి మేనిఫెస్టో-2024 విడుదల!

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ లో వైసిపి రెండు పేజీల మేనిఫెస్టోను ముఖ్యమంత్రి వైఎస్. జగన్ విడుదల చేశారు. అందులో ఇళ్ల స్థలాలు లేని అర్హులైన వారందరికీ ఇళ్లు, వైఎస్సార్ చేయూత నాలుగు విడతల్లో రూ. 75 వేల నుంచి రూ. లక్షా 50 వేలకు పెంపు, రైతు భరోసా రూ. 13500 నుంచి 16000కు పెంచుతామన్నారు. వైఎస్సార్ ఈబిసి నేస్తం నాలుగు దఫాల్లో 45 వేల నుంచి లక్షా 5 వేలకు పెంచుతామన్నారు. ఆటో, ట్యాక్సీ, లారీలు కొనుగోలు చేసేవారికి వడ్డీ రాయితీ, రెండు విడతల్లో పింఛను రూ. 3000 నుంచి రూ. 3500కు పెంచడం, 2028లో జనవరిలో మరో రూ. 250 పింఛను పెంచడం,లారీ , ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 10 లక్షల వరకు ప్రమాద బీమా, కౌలు రైతులకు కూడా రైతు భరోసా, యూనివర్శిటీల్లో బ్యాక్ లాగ్ లో ఉన్న 3590 పోస్టుల భర్తీ, మత్స్యకారుల భరోసాను ఐదేళ్లలో రూ. 50 వేల నుంచి రూ. లక్షకు పెంచుతామన్నారు. ప్రతి జిల్లాలో నైపుణ్యం కోసం స్కిల్ డెవలప్మెంట్ హబ్,అమ్మ ఒడి రూ. 15 వేల నుంచి రూ. 17 వేలకు పెంచనున్నారు, వాహన మిత్రను ఐదేళ్లలో 50 వేల నుంచి లక్షకు పెంచుతారు, ఐదేళ్లలో ఓబిసి నేస్తం అమలుచేస్తామన్నారు. 'చేయగలిగినవి మాత్రమే చెబుతున్నాం' అన్న ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి మేనిఫోస్టో ప్రతి ప్రభుత్వ అధికారి వద్ద ఉందన్నారు. మేనిఫెస్టో అంటే పవిత్ర గ్రంథం అని అభిప్రాయపడ్డారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశామన్నారు. తమ మేనిఫెస్టో అమలు చేసిన తీరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రూ. 2 లక్షల 70 వేల కోట్లను డిబిటి చేశామని తెలిపారు. నేరుగా ప్రజల ఖాతాల్లో డబ్బు వేశామన్నారు. తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ లో ఏపి సిఎం జగన్ 2024 మేనిఫెస్టో విడుదల చేశారు. రెండు పేజీల మేనఫెస్టోలో 9 హామీలు ఇచ్చారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఉన్నత విద్య, అభివృద్ధి, పేదలకు ఇల్లు, నాడు నేడు, మహిళా సాధికారత, సామాజిక భద్రత(సోషల్ సెక్యూరిటీ) అనేవి ఇందులో ఉన్నాయి.

# లైంగిక వేధింపులకు పాల్పడిన సిఆర్‌పిఎఫ్ డిఐజి డిస్మిస్

లైంగిక వేధింపులకు పాల్పడిన ఒక ఉన్నతాధికారిని విధుల నుంచి తప్పిస్తూ సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్(సిఆర్‌పిఎఫ్) ఉత్తర్వులు జారీచేసింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యుపిఎస్‌సి) సిఫార్సుపై కేంద్ర హోం వ్యవహారాల శాఖ ఆమోదం మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు వర్గాలు తెలిపాయి. సిఆర్‌పిఎఫ్‌కు చెందిన చీఫ్ స్పోర్ట్ ఆఫీసర్ ఖజన్ సింగ్ మహిళా సిబ్బందిని లైంగికంగా వేధిస్తున్నట్లు రుజువు కావడంతో ఆయనను విధుల నుంచి తొలగిస్తూ సిఆర్‌పిఎఫ్ ఉత్తర్వులు జారీచేసింది. ఖజన్ సింగ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్(డిఐజి) ర్యాంకులో ఉన్నారని వర్గాలు తెలిపాయి. సిఆర్‌పిఎఫ్‌కు చెందిన కొందరు మహిళా సిబ్బంది చేసిన లైంగిక వేధంపుల ఆరోపణలపై దర్యాప్తు జరిపిన సిఆర్‌పిఎఫ్ ఖజన్ సింగ్ దోషి అని తేల్చింది. దేశంలోనే అతి పెద్ద అనుబంధ సైనిక దళమైన సిఆర్‌పిఎఫ్ తన దర్యాప్తు నివేదికను యుపిఎస్‌సికి సమర్పించింది. దీనిపై కేంద్ర హోం శాఖ స్పందిస్తూ ఆయన ఉద్వాసనకు అనుమతించింది. సిఆర్‌పిఎఫ్ చీఫ్ స్పోర్ట్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తించడానికి ముందు ఖజన్ సింగ్ 1996 సియోల్ ఏషియన్ గేమ్స్‌లో మన దేశానికి ప్రాతినిధ్యం వహించారు. 200 మీటర్ల బటర్‌ఫ్లై ఈవెంట్‌లో రజత పతకాన్ని కూడా ఆయన సాధించారు. ప్రస్తుతం ముంబైలో పనిచేస్తున్న ఖజన్ సింగ్‌కు డిస్మిసల్ ఉత్తర్వులకు సమాధానం ఇవ్వడానికి 15 రోజుల వ్యవధిని ఇచ్చినట్లు వర్గాలు తెలిపాయి.



# ఉగ్రవాదుల దాడి.. ఇద్దరు సీఆర్పీఎఫ్ జవాన్లు మృతి



ఇంఫాల్: మణిపూర్‌లోని బిష్ణుపూర్ జిల్లాలో శనివారం తెల్లవారుజామున భద్రతా బలగాల శిబిరంపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్లు మృతిచెందగా, మరో ఇద్దరు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. మోయిరాంగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నరన్‌సీనా వద్ద ఉన్న ఇండియా రిజర్వ్ బెటాలియన్ క్యాంపుపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఉగ్రవాదులు శిబిరాన్ని లక్ష్యంగా చేసుకుని కొండలపై నుంచి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఇది దాదాపు 12.30 గంటలకు ప్రారంభమై దాదాపు 2.15 గంటల వరకు కొనసాగింది. ఉగ్రవాదులు బాంబులను కూడా విసిరారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com